తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
16 జూలై 2026




- దివిటిపల్లి ఐటి పార్క్‌లో అమరరాజా కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ ప్రారంభం
- ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి
- కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం
- భవిష్యత్తులో వేలాది మందికి ఉపాధి అవకాశాలు

# మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మహబూబ్‌నగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 15 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి సమీపంలోని అమరరాజా గిగా కారిడార్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అమరరాజా తెలంగాణలో తొలి భారీ పెట్టుబడి పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విధానంపై పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా కంపెనీలతో పోటీపడుతున్న అమరరాజా వంటి సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో 32 గిగావాట్ గంటల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న అత్యాధునిక ఈవీ బ్యాటరీ తయారీ యూనిట్ రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని, దీంతో పాలమూరు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా రూపు దిద్దుకుని వేలాది మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 700 మందికి ఉద్యోగాలు లభిస్తుండగా, వారిలో 400 మంది మహిళలు ఉండడం విశేషమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దేశ జనాభాలో 2.5 శాతం మాత్రమే ఉన్న తెలంగాణ దేశ జీడీపీలో 10 శాతం వాటా సాధించే దిశగా ముందుకెళ్తోందన్నారు. పరిశ్రమలకు అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులతో ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 90 టీఎంసీల నీటి కేటాయింపుపై కేంద్రం, ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలో పాలమూరు రైతులకు శుభవార్త అందిస్తామని చెప్పారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, ఆర్‌డీఎస్ ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ, ఈవీ బ్యాటరీ తయారీలో తెలంగాణ కీలక కేంద్రంగా ఎదుగుతోందన్నారు. ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అమరరాజా సీఎండీ గల్లా జయదేవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం వివిధ విభాగాలను సందర్శించి ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.




# వనపర్తిలో సీఎం పర్యటన విజయవంతం

- 850 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- బందోబస్తు సిబ్బందిని అభినందించిన ఎస్పీ సునితా రెడ్డి




**వనపర్తి బ్యూరో, జూలై 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన పర్యటనను వనపర్తి జిల్లా పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా పూర్తి చేశారు.

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లా పోలీసు శాఖ ముందస్తుగా సమగ్ర కార్యాచరణ రూపొందించి, 850 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రూట్ లైనింగ్, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు కీలక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ సునితా రెడ్డి, స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, అధికారులతో సమీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఆమె సమన్వయం, వ్యూహాత్మక ప్రణాళికతో సీఎం పర్యటన ప్రశాంతంగా ముగిసింది.

పర్యటన సందర్భంగా జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునితా రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ సునితా రెడ్డి మాట్లాడుతూ, సీఎం పర్యటన విజయవంతం కావడంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కర్తవ్యనిబద్ధత, అప్రమత్తత, క్రమశిక్షణతో పనిచేశారని కొనియాడారు. బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవాస్ఫూర్తితో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# దత్తాయపల్లి అభివృద్ధికి మరో ముందడుగు

- పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శంకుస్థాపన
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో గృహప్రవేశాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

మిగతా 11లో..



# ప్రభుత్వ పాఠశాలలే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది

- విద్యాశాఖను నా వద్దే ఉంచుకున్నది అందుకే: సీఎం రేవంత్ రెడ్డి
- కొత్తకోటలో రూ.1.77 కోట్లతో నిర్మించిన జెడ్పీ బాలికల పాఠశాల భవన ప్రారంభం
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



వనపర్తి బ్యూరో, జూలై 15 (జనంసాక్షి): "రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది. ఆ నమ్మకంతోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విద్యా శాఖను నా వద్దే ఉంచుకున్నాను" అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, మౌలిక సదుపాయాల లోపమే విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు వెళ్లడానికి కారణమైందని పేర్కొన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోటలో సీఎస్ఆర్ నిధులతో రూ.1.77 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి నియోజకవర్గంలో పలు సాగునీటి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

మిగతా 11లో..

# వరుణుడి కోసం రైతన్న ఎదురుచూపు

- మండుతున్న ఎండలతో అల్లాడుతున్న పంటలు

**జడ్చర్ల, జూలై 15 (జనంసాక్షి):** మృగశిర కార్తె ప్రవేశించి నెల రోజులు గడుస్తున్నా వరుణ దేవుడు కరుణించకపోవడంతో జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి తొలకరి జల్లులు కురిసి భూమి చల్లబడాలి, కానీ అందుకు భిన్నంగా జూలై నెలలో కూడా ఎండలు మండుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

**ఆశగా విత్తితే.. నిరాశే మిగిలేలా...**

కొద్దిపాటి వర్ష సూచనలతో, ఆశతో రైతులు తమ పొలాల్లో విత్తనాలు వేశారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో, మొలకెత్తిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయి. ముఖ్యంగా మొక్కజొన్న పంట వర్షాభావం వల్ల పూర్తిగా ఎండిపోతుండగా, వేసిన పత్తి పంటనైనా కాపాడుకోవాలని రైతులు నానా తంటాలు పడుతున్నారు. పంటను కాపాడేందుకు స్వయంగా వాటర్ పైపుల ద్వారా నీరు పడుతూ తమ పత్తి చేనును దక్కించుకునేందుకు రైతులు పడుతున్న ఆరాటం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. ఎండ తీవ్రతకు భూమి పగుళ్లు ఇచ్చి, పంటలు విలవిలలాడుతున్నాయి.

**ఆగం అవుతున్న రైతన్న...**



పెట్టుబడుల కోసం అప్పులు చేసి, ఎన్నో ఆశలతో సాగు చేసిన పంటలు చేతికి అందకముందే ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ఇప్పటికే సాగుకు చేసిన ఖర్చు అంతా వృథా కావడంతో పాటు, తిరిగి మళ్లీ విత్తనాలు వేయాలంటే తమ దగ్గర డబ్బులు లేక, వాతావరణం సహకరించక రైతులు ఆగం అవుతున్నారు.

**ప్రభుత్వం స్పందించాలి...** వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం అప్రమత్తమై, ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచించాలని, ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వరుణుడు కరుణించి, త్వరలోనే వర్షాలు కురిపించాలని జడ్చర్ల మండల రైతన్నలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## యస్.ఆర్.ఐ. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ



**లింగాల, జులై 15 (జనంసాక్షి):** లింగాల గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న యస్.ఆర్.ఐ. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ నమోదు, మ్యాపింగ్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారాలను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రక్రియ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, నిర్దేశిత గడువులోగా వేగవంతంగా, పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ యస్.ఆర్.ఐ. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తసీల్దార్ వెంకటేష్,గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ గౌడ్, నాగేశ్వర్ రావు,ఈందిరమ్మ,రాజు నాయక్, మల్లయ్య , శేఖర్ రాథోడ్,శివ,శివాజీ, బిల్ఓలు, గ్రామపంచాయతీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సివిల్స్ పరీక్షలు రాసేందుకు ఉచిత శిక్షణ



**గద్వాల నడిగడ్డ, జులై 15(జనంసాక్షి);** బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ లో సివిల్ సర్వీసెస్ లాంగ్‌టర్మ్ పరీక్ష-2027 రాసేందుకు అర్హులైన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డిగ్రీ పూర్తి చేసి 35 సంవత్సరాలలోపు ఉన్న అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆగస్టు16న నిర్వహించే రాత పరీక్ష ద్వారా ఎంపికైన150 మంది అభ్యర్థులకు ఆగస్టు 24 నుంచి హైదరాబాదులో 10 నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 17 నుంచి ఆగస్టు 7వ తేదీలోగాwww.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు భోజన వసతికై నెలకు రూ.5000 స్టయిఫండ్ చెల్లిస్తారని, స్టడీ మెటీరియల్‌కు రూ.5000 ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంత వాసులకు రూ.2.00 లక్షల లోపు మాత్రమే ఉండాలన్నారు. అర్హులైన వారిలో నుంచి 75 శాతం సీట్లు బీసీలకు, మిగిలిన 25 శాతం సీట్లు ఇతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల నిరుద్యోగులు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 08546-293022, 9985434941 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన అన్నారు.

## పరామర్శకు పార్టీతో పనిలేదని నిరూపించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**నర్వ, జులై15 (జనంసాక్షి):** నర్వ మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నా యకులు లక్ష్మణ్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వెంటనే లక్ష్మణ్ గౌడ్ సొంత ఇంటికి వెళ్లి పరామర్శించిన మఖ్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి.పార్టీకి ఎనలేని సేవలు అందించిన లక్ష్మణ్ గౌడ్ అనారోగ్య విషయంపట్ల దిగ్భ్రాంతి చెందారు. ఎమ్మెల్యేగా తాను గెలిచినా ప్రతిసారి లక్ష్మణ్ గౌడ్ పార్టీకి చేసిన సేవలు గుర్తుచేశారు,సమయానికి మందులు వేసుకొని త్వరగా మంచిగా అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, దండు అయ్యప్ప శంకర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి చేసిన ఎంపీడీఓ



**నర్వ, 15 జులై (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో కస్తూర్బ గాంధి బాలికల విద్యాలయంలో,పాఠశాల కళాశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీడీఓ శ్రీనివాస్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని,చదువులోనే కాకుండ ఆటలా పోటీలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిపిఎమ్ జయన్న,స్థానిక సర్పంచ్ హన్మంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొని తమ సందేశాన్ని అందించారు. ఎపిఎమ్ చంద్రశేఖర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ శిరీష, మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సమస్యపై అర్ధరాత్రి వరకు సర్పంచ్ ఆకస్మిక తనిఖీ



**మానవపాడు, జులై 15 (జనంసాక్షి):** మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో మిషన్ భగీరథ తాగు నీటి సరఫరా వారం రోజులుగా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ పి. హుస్సేన్ బుధ వారం రాత్రి సుమారు 10 గంటలకు గ్రామస్తులతో కలిసి గ్రామంలోని మూడు వాటర్ ట్యాంకులను ఆకస్మికంగా పరిశీలించారు. ట్యాంకుల్లో నీరు లేకపోవడాన్ని గుర్తించి, సంబంధిత సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టారు. అనంతరం రాత్రి 1 గంటలోపు మూడు ట్యాంకులను పూర్తిగా నీటితో నింపించారు.వారం రోజులుగా ట్యాంకులను సక్రమంగా నింపకుండా "పైన నుంచి వాటర్ ఫ్లో రావడం లేదు" అని చెబుతూ నిర్లక్ష్యం చేస్తున్న వాటర్‌మెన్లపై అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీర్, సమద్, వార్డు సభ్యుడు రాజేష్, సి. మధు, రాఘవేంద్ర గౌడ్, గోపాల్, కే. జనార్ధన్, బోయ జయన్న, ప్రవీణ్, మధు, వలి, జగదీష్ గౌడ్, వాటర్‌మెన్ బిసన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ సురేష్



**మల్దకల్, జులై 15 (జనంసాక్షి):** మండల విద్యాధికారి జి.సురేష్ బుధ వారం మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి, చిప్పదొడ్డి,విఠలాపురం, నాగర్ దొడ్డి గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లెందొడ్డి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ స్టవ్‌పై మధ్యాహ్న భోజన వంట కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. చిప్పదొడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనా విధానాలను పరిశీలించి,విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు. విఠలాపురంలో గ్రామ సర్పంచ్‌తో కలిసి పాఠశాల వంట షెడ్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. నాగర్ దొడ్డి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత,మెనూ అమలు,పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూప్రతి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలప్రకారం నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన వాతావరణం పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు.

## డిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ



**అమరచింత, జులై 15 (జనంసాక్షి):** బుధవారం పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశాయి మురళీధర్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ దేశాయి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ విద్య సంవత్సరం కూడా విద్యార్థులకు రెండు జతల స్కూల్ షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మమ్మ దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత. సుధా. హరిత. మాసూమ్. బి.జ్యోతి. బాలమణి. షకీలా బేగం. సుహాని. సిద్దికు. తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్ జిల్లాలో 'సర్' సర్వే దారుణం.. దళారుల చేతుల్లో ఓటర్లు

- సర్ సర్వే రగడ అటు అధికారుల జులుం..ఇటు ఓటర్ల అవస్థలు!
- నత్తనడకన ఓటర్ల సవరణ..దళారులను ఆశ్రయిస్తున్న జనం!
- ఇళ్లకు రాని బీఎల్‌వోలు..ఆఫీసుల చుట్టూ ఓటర్ల ప్రదక్షిణలు!





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, జులై 15 (జనంసాక్షి):** జిల్లాలో 'సర్' సర్వే గందరగోళంగా అధికారుల వేధింపులతో బీఎల్‌వోల ఆందోళన క్షేత్రస్థాయిలో సహకారం కరువై ఓటర్ల పెదవి విరుపు జిల్లా వ్యాప్తంగా సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ తీవ్ర వివాదాలకు, గందరగోళానికి కేంద్రబిందువుగా మారింది. ఒకవైపు గడువులోగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలంటూ ఉన్నతాధికారులు బూత్ స్థాయి అధికారులపై తీవ్ర అదనపు పనిభారాన్ని, మానసిక ఒత్తిడిని నెడుతుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో సిబ్బంది నుంచి తమకు ఎలాంటి కనీస సహకారం అందడం లేదని సామాన్య ఓటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వేధింపులు భరించలేక జిల్లాలో ఓ మహిళా బీఎల్‌వో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఉన్నతాధికారుల టార్గెట్ల జులుం, ఆసుపత్రి పాలైన సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ, ఐసీడీఎస్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. జిల్లాలో సిబ్బంది కొరత కారణంగా ఒకే బీఎల్‌వోకు రెండు లేదా అంతకంటే ఎక్కువ గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో పనిభారం రెట్టింపైంది. నిరంతరం గ్రూప్ కాల్స్ చేస్తూ, టార్గెట్లు పూర్తి చేయాలంటూ అధికారులు మానసికంగా వేధిస్తుండటంతో తట్టుకోలేక ఓ మహిళా బీఎల్‌వో బలవన్మరణానికి యత్నించింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, క్షేత్రస్థాయి వాస్తవాలను గమనించకుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై తోటి ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

**ఇళ్ల వద్దకు రాని బీఎల్‌వోలు...**

ఓటర్లు దళారులను ఆశ్రయిస్తున్న జనం మరోవైపు, క్షేత్రస్థాయిలో బీఎల్‌వోల నిర్లక్ష్యంపై సామాన్య ప్రజలు పెదవి విరుస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాల్సి ఉండగా, అధికారులు ఇళ్ల వైపు రావడం లేదని ఓటర్లు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయాల్లో లేదా పంచాయతీ ఆఫీసుల్లో కూర్చుని, ఫోన్ల ద్వారా వివరాలు సేకరిస్తూ కాలయాపన చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు, వృద్ధులు ఫారాలు నింపలేక సాయం అడిగితే "మాకు టైమ్ లేదు" అంటూ బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. ఈ గందరగోళం వల్ల తమ ఓట్లు ఎక్కడ గల్లంతవుతాయోనని జిల్లా ఓటర్లు భయాందోళన చెందుతున్నారు.ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని బీఎల్‌వోల వేధింపులను అరికట్టాలని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ ఓటర్ల సవరణ ప్రక్రియను సరళతరం చేయాలని జిల్లా ప్రజలు, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## పార్ట్‌టైమ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నాగర్‌కర్నూల్, జూలై 15 (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి పార్ట్‌టైమ్ ప్రాతిపదికన సూపర్‌వైజర్, అసిస్టెంట్ తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి వి.ఆర్. లక్ష్మి బుధవారం తెలిపారు. జూలై 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులైన అభ్యర్థులు విద్యార్హతల ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు జూలై 17న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ బాలికల, బాలుర గురుకులాలు, జూనియర్ కళాశాలల్లో హిందీ, ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, కంప్యూటర్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ల్యాబ్ అసిస్టెంట్ తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**అమరచింత, జూలై 15 (జనంసాక్షి):** బుధవారం మండలంలోని వ్యవసాయ శాఖ వారు అందిస్తున్న సూచనల ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందజేయపడుతున్న పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేసుకోవాలి. ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కనుక రైతుబీమా రైతుబంధు ప్రధాని మోడీ స్కీమ్ సబ్సిడీ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ వర్తిస్తుంది. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు నష్టపోయే అవకాశం ఉంది. ఈ విషయంలో వ్యవసాయ శాఖ వారు ఒక్క అమరచింత పట్టణంలో 600 మంది రైతులు ఉన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోలేదని జాబితాను విడుదల చేశారు. కనుక వెంటనే త్వరపడి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మీ రిజిస్ట్రేషన్ కోసం మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి, వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## హైదరాబాద్ సివిల్ కోర్ట్ బెంచ్ క్లార్క్ ఆంజనేయులుకు సత్కారం

- బిజెపి మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్



**ఖిల్లా ఘనపురం,15, జూలై (జనంసాక్షి):** హైదరాబాద్ న్యాయశాఖలో బెంచ్ క్లార్క్‌గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు ముదిరాజ్ ను బుధవారం స్థానిక మండల బిజెపి మండల నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ మాట్లాడుతూ హైకోర్టు నిర్వహించిన జ్యుడీషియల్ పరీక్ష ఉత్తీర్ణత సాధించి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ కి.ఎంపిక కావడం జరిగింది అని సాధారణ కుటుంబంలో పుట్టి కృషి. పట్టుదలను తీసుకొని ముందుకు సాగిపోయారు అని రోజు రోజుకు అడుగులు ముందుకు వేస్తూ ఎన్నో సవాలను ఎదుర్కొంటూ. మొదటి ప్రయత్నంలోనే కోర్టు బెంచ్ క్లార్క్ ఆఫీసర్ గా సెలెక్ట్ కావడం చాలా అదృష్టం అని బుచ్చిబాబు గౌడ్ అన్నారు అవకాశాలు మన కోసం రావు మనమే కష్టపడి వాటిని సృష్టించుకోవాలి సాధించుకోవాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాల్ ముదిరాజ్ షాపూర్ ఆంజనేయులు గౌడ్ బెస్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కొత్తకోట పర్యటన - అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టు

- తల్పునూర్ గ్రామ జిల్లా మార్పు కోసం దీక్ష 30 రోజులు పూర్తి

**రేవల్లి, జూలై 15 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి కొత్తకోట పర్యటన నేపథ్యంలో తల్పునూర్ గ్రామాన్ని కొత్త జిల్లా నాగర్ కర్నూల్ లో కలపాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరవధిక దీక్ష బుధవారం నాటికి 30 రోజులు పూర్తి చేసుకుంది. గత నెల రోజులుగా గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొంటూ రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. తమ గ్రామాన్ని సమీపంలోని కొత్త జిల్లా కేంద్రంలో విలీనం చేయాలని, ప్రస్తుత జిల్లా కేంద్రం దూరంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి కోసం జిల్లా మార్పు అనివార్యమని దీక్షలో పాల్గొన్న వారు స్పష్టం చేశారు.

**సీఎం పర్యటన - ముందస్తు అరెస్టులు...**

ముఖ్యమంత్రి నేడు కొత్తకోటలో పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. తల్పునూర్ గ్రామం జిల్లా మార్పు కోసం పోరాడుతున్న అఖిలపక్ష నాయకులను, దీక్షా శిబిరం నిర్వాహకులను తెల్లవారుజామునే దీక్ష శిబిరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అఖిలపక్ష నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్పునూర్ గ్రామ భవిష్యత్తు కోసం గతంలో దీక్ష ప్రారంభించిన అధికార పార్టీ నాయకులే అధికారం చేపట్టిన తర్వాత ఆ యొక్క హామీని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. గ్రామ భవిష్యత్తు కోసం పునాదులు వేస్తున్న అఖిలపక్ష నాయకులను అధికార బలంతో అక్రమ అరెస్టులు చేయించడం సరికాదని, భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. వారిని సమీప రేవల్లి మండలం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

**గ్రామస్థుల ఆగ్రహం...**

అఖిలపక్ష నాయకుల అరెస్టుతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శాంతియుతంగా దీక్ష చేస్తున్న తమ నాయకులను అరెస్టు చేయడాన్ని గ్రామస్థులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తమ గోడును ప్రభుత్వానికి వినిపించే అవకాశం కూడా ఇవ్వడం లేదని వాపోయారు. తమ గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలనే ఏకైక డిమాండ్‌తో 30 రోజులుగా పోరాటం చేస్తున్నామని, సీఎం స్వయంగా తమ గ్రామానికి వచ్చి హామీ ఇచ్చేవరకు దీక్షలు విరమించేది లేదని గ్రామ పెద్దలు తేల్చి చెప్పారు.



## ముఖ్యమంత్రిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**అయిజ, జూలై 15 (జనంసాక్షి):** అయిజ పోలీస్ స్టేషన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఫిర్యాదుచేశారు. సీఎం ప్రతిపక్ష నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు కురువ పల్లయ్య రైతులతో కలిసి ఫిర్యాదు చేశారు.

## మృతురాలి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహాయం

**రేవల్లి, జూలై 15 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామానికి చెందిన తప్పేట చిన్నమ్మ అనారోగ్య కారణాలతో మంగళవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు బాధిత కుటుంబానికి పరామర్శించి 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అడవిరావుల చెరువులో భూ రీసర్వేపై అవగాహన సదస్సు



**మల్దకల్, జూలై 15(జనంసాక్షి):** మండల పరిధిలోని అడవిరావుల చెరువు గ్రామంలో బుధవారం భూముల రిసర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తహసిల్దార్ ఝాన్సీ రాణి హాజరై సర్వే గురించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భూముల రిసర్వేలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో రిసర్వే మల్దకల్ మండలంలోని ఏడు గ్రామాలను ఎంపిక చేసి ముందస్తుగా ఆయా గ్రామాలలో రిసర్వే నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. అడవిరావుల చెరువు గ్రామంలో రిసర్వే చేస్తామని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం గ్రామ కంఠం గ్రామ శివారు గ్రామంలోని రోడ్లు పట్టా భూములు ప్రభుత్వ భూములు తదితర వాటిని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ బీచుపల్లి, గిర్దవర్ మహేందర్, సర్పంచు మరియమ్మ, జెపిఓ గజేంద్ర గౌడ్, పంచాయతీ కార్యదర్శి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 21 వరకు గ్రామాలలో సదస్సులు నేతివానిపల్లి, ఎద్దులగూడెం, ఉల్లిగపల్లి, శేషంపల్లి గ్రామాలలో జరుగుతాయి.

## క్విట్ కార్పోరేట్, జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి




**చేర్యాల, జూలై 15 (జనంసాక్షి):** క్విట్ కార్పోరేట్, జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలో బుధవారం సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆముదాల నర్సిరెడ్డి, గూండ్ర రవీందర్ ల అధ్యక్షతన చేర్యాల మండల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కార్మికులు, రైతుల ,వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను రద్దు చేయాలని, దేశ సంపదను రోజురోజుకు దోచుకుంటున్నా కార్పొరేట్ ప్రైవేటీకరణ అనుకూల విధానం రద్దు చేయాలని ఆగస్టు 10న దేశవ్యాపితంగా మండల కేంద్రాలలో జరిగే క్విట్ కార్పోరేట్, జైల్ బరో కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ధర్నాలను జయప్రదం చేయాలని వేల సంఖ్యలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈ మండల సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, బోయిని మల్లేశం, తుప్పటి రాజు, మల్లన్ని ఎల్లయ్య ,బీయా సిద్దులు, చెట్టే కిష్టయ్య, బొప్పనపల్లి ఎల్లయ్య ,తేలు ఇస్తారి, దొగ్గల కనకవ్వ, యాదారం బ్రహ్మయ్య, కత్తుల నరసింహారెడ్డి, సుర్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ

- ఎస్పీని కలిసిన న్యాయవాదులు

**నారాయణపేట, జూలై 15(జనంసాక్షి):** న్యాయవాది ఉండేకోడ్ నీరజ్‌పై దాడికి నిరసనగా బుధవారం నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ విషయంలో బాధితునికి సహకరించక నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులుసంబంధిత ఎస్సై సీఐలను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీని కలిసిన నారాయణపేట న్యాయవాదులు కోరారు. తన పట్టా భూమి పై సాగు చేసుకుంటున్న న్యాయవా ది నీరజ్ పై పక్క పట్టాదా రులు విచక్షణ రైతంగా లాఠీలతో కర్రలతో దాడి చేసి గాయపరిచిన వ్యక్తు లపై నామమాత్రపు కేసు వేసి వారి వైపే మద్దతు ఇస్తున్న సంబంధిత ఎస్ఐ సీఐలను సస్పెండ్ చేయాల ని న్యాయవాదిని తీవ్రంగా గాయపరిచి వారిపై హత్యాయత్నం చేసిన నిందితులపై బి ఎన్ ఎస్ హత్యాయత్నం కేసును చేయాలని నారాయణపేట న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో దామోదర్ గౌడ్ అధ్యక్షతన తమ విధులను బహిష్కరించి కోర్టు నుండి ఎస్పీ ఆఫీసు వరకు పాదయాత్రగా బయలుదేరి వారికి చట్టపరమైన చర్యల గురించి ఎస్పికి వినతి పత్రాన్ని నారాయణపేట న్యాయవాదులు సమర్పించారు. ఈరోజు జిల్లా ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు వారు తీసుకొనే తదుపరి చర్యలు అనంతరము న్యాయవాద సంఘాలు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.



## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్



**మక్తల్, జూలై 15 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీలోని 1, 2, 13, 14వ వార్డుల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను జిల్లా అడిషనల్ కలెక్టర్ శీను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాత బజార్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం (స్పెషల్ వేవ్)లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు పరిధిలోని బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలోనే జాతీయ సెమినార్ నిర్వహించాలి

- ముఖ్యమంత్రి గారికి పోస్టుకార్డుతో వినతి
- సందే కార్తీక్ మాదిగ



**మహబూబ్‌నగర్ ప్రతినిధి జూలై 15(జనంసాక్షి):** బుధవారం పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి పోస్టుకార్డుల ద్వారా లేఖలు రాస్తూ, పాలమూరు యూనివర్సిటీలోనే జాతీయ సదస్సు నిర్వహించాలని, వెనుకబడిన ఈ ప్రాంతానికి విద్యా, పరిశోధనా రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పాలమూరు ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్య, పరిశోధనలు, ఉపాధి అవకాశాల అభివృద్ధి కోసం పాలమూరు యూనివర్సిటీకి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు కేటాయించి మౌలిక వసతులను బలోపేతం చేయాలని కోరారు. జాతీయ సదస్సును పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు విద్యార్థులు, పరిశోధకులకు విశేష ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రయోజనాలను పరిరక్షిస్తూ, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి గారు విద్యార్థుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి పాలమూరు యూనివర్సిటీలోనే జాతీయ సదస్సు నిర్వహించడంతో పాటు రూ.100 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులు కోరరు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలీ

- బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప



నారాయణపేట జూలై 15(జనం సాక్షి):అగ్రవర్ణ దురహంకారంతో దుర్భాషలాడిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి నీ బర్తరఫ్ చేసి వెంటనే అరెస్ట్ చేయాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప యాదవ్ డిమాండ్ చేశారు.

బుధవారం ఆయన నారాయణ పేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు, 82 ఏళ్ల బీసీ యాదవ మహిళ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత, కుల అహంకారపూరిత వ్యాఖ్యలను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఫ్లెక్సీలో తన తండ్రి ఫోటో లేదనే కారణంతో ఈశ్వరమ్మ యాదవ్ ని శివచరణ్ రెడ్డి దూషించడంపై మాట్లాడు తూ కుల అహంకారంతో మాట్లాడిన శివచరణ్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని, ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గౌరవించి బోర్డు సభ్యురా లిగా నియమిస్తే,దాన్ని ఓర్చుకోలేక ఒక వర్గం ఆధిపత్య ధోరణి ప్రదర్శి స్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ లకు పదవు లు వస్తే రెడ్డి నాయకులు ఎందుకు ఓర్చుకోలేక పోతున్నారు? కాంగ్రెస్ పార్టీ కేవలం రెడ్డిల పార్టీయా? బీసీలకు విలువ లేదా? బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకు లు ప్రశ్నించారు. శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగంగా ఈశ్వరమ్మ యాదవ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## నాణేలు లభ్యంపై కేసు నమోదు

**గట్టు, జులై 15 (జనంసాక్షి);**
గట్టు మండల కేంద్రంలో పాత గోడ కూల్చిన దాంట్లో లభ్యమైన నాణేల సంఘటనలో తాసిల్దార్ విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. గోడ కూల్చగా కూలీలకు లభ్యమైన 33 వెండి నాణేలతో పాటు రూ లక్ష నగదు, 9.5 గ్రాముల బంగారం ముక్కను ఇంటి యజమాని శ్యాంసుందర్ జోషి తాసిల్దార్ కు అప్పగించగా వాటిని పంచనామ నిర్వహించి శ్యాంసుందర్ జోషి నివాసంలో మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు, తాహిల్లర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం వాటిని పోలీసులకు అప్పగించాడని తెలిపారు. అయితే ఇందులో ఇంకా నాణ్యాలు ఉన్నాయని వాటిపై విచారణ చేపట్టాలంటూ తాసిల్దార్ ఫిర్యాదులో తెలిపారని దీని ఆధారంగా గోపి, రాముడు, జీమేష్, భాస్కర్, బజారి లపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు

- పాల్గొన్న ఉర్కొండ ఏఎస్ఐ అంజన్ రావు



**ఉర్కొండ, జూలై 15, (జనంసాక్షి);** ఉర్కొండ మండలం జకినాలపల్లి గ్రామంలో సర్పంచ్ కదిరి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉర్కొండ ఏఎస్ఐ అంజన్ రావు పాల్గొన్నారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రతి ఇంటి వద్ద, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొని సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని నిర్ణయించారు.

## ముదిరెడ్డిపల్లి గ్రామంలో జలమహోత్సవం నిర్వహణ



**గుండుమాల్, జూలై 15(జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో జల మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. జల మహోత్సవం జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న తాగునీటిని ప్రజలు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ మాట్లాడుతూ ఒక్కప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి వాడుతూ వాటిని వృధా చేస్తున్నాం. భూగర్భ జలాలను పెంచడం, వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆ నీటిని సక్రమంగా వినియోగించుకోవడం మన బాధ్యత, గ్రామంలోని ఓవర్ ట్యాంక్ నుండి నీళ్లు ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరుని సరఫరా చేయడం, అందరు ఈ మిషన్ భగీరథ నీటిని త్రాగాలని, నీటిని వృధా చేయరాదని చెప్పారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవమ్మ కృష్ణయ్య, మిషన్ భగీరథ సిబ్బంది, ఉప సర్పంచ్ సత్యమ్మ భీమయ్య, వార్డు సభ్యులు బోయ మన్నప్ప, ఎర్ర హన్మప్ప, చెక్క బుక్కప్ప, చిన్న కృష్ణయ్య గుడిసె హన్మప్ప, కుర్వ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు బోయ సావిత్రి, గ్రామ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియను వేగవంతం చేయండి

- మున్సిపల్ మేనేజర్ లక్ష్మన్న



**జడ్చర్ల, జూలై 15 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలోని కావేరమ్మపేట పరిధిలో జరుగుతున్న సమగ్ర సర్వేను బుధవారం మున్సిపల్ కార్యాలయ మేనేజర్ లక్ష్మన్న, ఆర్వో సలాంలు పరిశీలించారు. పిఎస్ నంబర్ 152లో జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన అనంతరం, వారు సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ లక్ష్మన్న మరియు ఆర్వో సలాంలు సర్వే సిబ్బందికి సమగ్ర సర్వే ప్రాముఖ్యత పై పూర్తి అవగాహన కల్పించారు. ప్రజల నుండి సమాచారాన్ని సేకరించే క్రమంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని వారు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగేష్, బిఎల్ఓ శోభ, వార్డు ఆఫీసర్లు డి. కృష్ణయ్య, అశ్విని, మణిదీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు సిబ్బంది నియమాకం



**తెలకపల్లి, జూలై 15, (జనంసాక్షి):**
తెలకపల్లి మండలంలోని గౌరారం, గట్టు రావిపాకుల, ఆలేరు, పెద్దపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతులకు ఎంపికైన ఇన్స్ట్రక్టర్లు, ఆయాలు బుధవారం విధుల్లో చేరినట్లు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి విధి నిర్వహణ, చిన్నారుల బోధన, సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచులు వారికి స్వాగతం పలికి ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించారు. ఇన్స్ట్రక్టర్లుగా మండల పరిధిలోని గౌరారంలో రిజ్వానా బేగం, గట్టు రావిపాకులలో ఏ. శైలజ, ఆలేరులో డి.విజయ, అదేవిధంగా పెద్దపల్లి గ్రామలో కే. కవిత విధుల్లో చేరగా, ఆయాలుగా గౌరారంలో పి. అనూష, ఆలేరులో రేష్మ, పెద్దపల్లిలో బాలేశ్వరమ్మ బాధ్యతలు స్వీకరించారు. ప్రీ ప్రైమరీ తరగతుల్లో గౌరారంలో 31 మంది, పెద్దపల్లిలో 35 మంది, గట్టు రావిపాకులలో 22 మంది, ఆలేరులో 18 మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం



**కొత్తపల్లి, జూలై 15(జనంసాక్షి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి పేదోడికి బాసటగా నిలవాలని అకాంక్షించి నేడు ఆరోగ్యంతో ఇబ్బంది పడిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండు కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది దానిలో భాగంగానే కొత్తపల్లి మండలంలోని ఎక్కమే గ్రామంకు చెందిన గుర్రాల వెంకటమ్మకు ఆరోగ్యంతో ఇబ్బంది పడుతున్నందున గ్రామ సర్పంచ్ పెద్దరాజు వెంకటరెడ్డి మరియు పెద్దల సమక్షంలో 54000 వేల రూపాయలను మంజూరు చేసిన చెక్కుని అందజేయడం జరిగింది. గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఉత్సాహంగా మట్టిఎద్దుల ఊరేగింపు



**కేటీదొడ్డి, జూలై 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని కుచినెర్ల గ్రామంలోని బుధవారం రైతులు మట్టిఎద్దుల అమావాస్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమావాస్య రోజు ఒండ్రుమట్టితో తయారు చేసిన మట్టిఎద్దులను వ్యవసాయ భూములు ఉన్నవారు మట్టిఎద్దులను తయారు చేసి గరక, పూలు, పసుపు కుంకుమతో అలంకరించి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంబులింగస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మట్టి ఎద్దులను పూజించి గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపును తిలకించేందుకు వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు. మట్టిఎద్దుల అమావాస్యను జరుపుకోవడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉన్నారు.

## నేత యాపచెట్టు సునీల్‌కు ఘన నివాళి



**గోపాల్‌పేట, జూలై 15 (జనంసాక్షి):** గోపాల్‌పేట మండలంలో సీపీఎం మండల కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన దివంగత యాపచెట్టు సునీల్ 15వ వర్ధంతిని బుధవారం సీపీఐ, సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ చౌరస్తాలోని యాపచెట్టు సునీల్ స్మారక స్తూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన స్మారక సభలో నాయకులు మాట్లాడుతూ సునీల్ ప్రజా ఉద్యమాలకు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవను చాటారు.
ఈ కార్యక్రమంలో మండ్ల ఆంజనేయులు, డి.బాల్‌రెడ్డి, గోపాలకృష్ణ, సుధాకర్, చందు, రాజు, చంద్రశేఖర్, మధు, ఆధి, భాను, నర్సింహ, రమేష్, కురుమూర్తి, బురాన్ తదితర సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**గోపాల్పేట, జూలై 15(జనంసాక్షి):** గోపాల్పేట మండలం హనుమాన్లగడ్డ గ్రామానికి చెందిన పూసల లక్ష్మీనారాయణ (51) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివన్న, ఉమ్మడి మండల గోపాల్పేట వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మంద సత్యశీలరెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుడి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం ప్రకటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో పార్టీ నాయకులు అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్, కేతపల్లి వెంకటయ్య, కొంకలి వెంకటేష్, ట్రాక్టర్స్ రవి, శివుడు, చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయానికి మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

- ప్రజల సమస్యలను నేరుగా విని త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 15(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మొత్తం 25 ఫోన్‌కాల్స్ అందినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు, ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా ఎస్పీకి ఫోన్‌చేసి తమ సమస్యలను వివరించారు. ప్రజలు ప్రధానంగా గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడం, బెల్ట్ షాపులను మూసి వేయడం, భూ తగాదాలు, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ మద్యం విక్రయాలు, పాన్‌షాపుల్లో గుట్కాల విక్రయాలు, రాత్రి వేళల్లో మద్యం సేవించి గొడవలు చేయడం, ఎస్ఐ ఫిర్యాదు స్వీకరించలేదనే ఆరోపణ లు, కానిస్టేబుల్ భూ వివాదాల్లో జోక్యం చేసుకో వడం, పెండింగ్ దొంగత నాల కేసుల దర్యాప్తు, ఓపెన్ డ్రింకింగ్, రాత్రి పెట్రోలింగ్ పెంచడం, చీటింగ్ కేసులు వంటి అంశాలపై ఫిర్యాదులు చేశారు. అలాగే మరికల్ మండలం తిలేరు గేట్ వద్ద ప్రజల భద్రత కోసం బ్యారి కేడ్లు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్లు అమర్చాలని విజ్ఞప్తి చేశారు. నారాయణపేట పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్, యాద్గిరి రోడ్, సరాఫ్ బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.
ఉట్కూర్ లో కొంతమంది రౌడీ షీటర్లు, కమ్యూనల్ షీటర్ల జాబితాలో ప్రమేయం లేని అమాయకుల పేర్లు ఉన్నాయనే ఫిర్యా దుపై స్పందించిన జిల్లా ఎస్పీ, సమగ్ర విచారణ నిర్వహించి అర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మక్తల్‌లో కారు మిస్సింగ్ కేసు, వెండి ఆభరణాల చోరీ కేసు, మద్దూరులో బెల్ట్ షాపులు, ఓపెన్ డ్రింకింగ్, గొర్రెల చోరీ కేసులు, భూ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులు కూడా అందా యి. ఈ సందర్భంగా ఒక వ్యక్తి ఫోన్ ద్వారా స్పంది స్తూ, **"డయల్ యువర్ ఎస్పీ"** కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైందని, ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడు తూప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వయం గా నమోదు చేసి సంబం ధిత




పోలీస్ అధికారులకు వెంటనే పంపించామని తెలిపారు. ప్రతి సమస్యను నిష్పక్షపాతంగా విచారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.
ఇలాంటి "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమాలను తరచుగా నిర్వ హించి ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# చెత్తకుప్పల్లో కాదు.. 'ఊయల'లో ఉంచండి.. కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 15(జనంసాక్షి):** అనివార్య పరిస్థితుల్లో నవజాత శిశువులను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, చెత్తకుప్పలు వంటి ప్రాంతా ల్లో వదిలివేయకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'ఊయల' లో సురక్షితంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నారాయణపేట ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఊయల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవదిలివేయబడిన శిశువుల ప్రాణాలను కాపాడి వారికి భద్రమైన సంరక్షణ కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఒకవైపు కొంత మంది నవజాత శిశువులను అనాథలుగా వదిలి వేస్తుండగా, మరోవైపు సంతానం లేని దంపతులు సిఏఆర్.డి.నిబంధనల ప్రకారం చట్టబద్ధ దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకుని శిశువును పెంచుకునే అవకాశం లేని తల్లిదండ్రులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా 'ఊయల'లో వదిలి వెళ్లాలని సూచించారు.
ఊయలలో ఉంచిన శిశువులను మహిళా,శిశు సంక్షేమశాఖ పూర్తి బాధ్యతతో సంరక్షించి, అమల్లో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుని అర్హులైన దత్తత తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇచ్చే ప్రక్రియను నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమం ద్వారా నవజాత శిశువుల ప్రాణాలను కాపాడడంతో పాటు వారికి మంచి భవిష్యత్తు కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడి




కల్ కాలేజీ సూపర్‌ఇంటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ ఆదిత్య, డిఎంహెచ్వో జయచంద్ర మోహన్, డిసిపిఓ కరిష్మా, ప్రొఫెసర్లు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# రైతులను కించపరిచే వైఖరి మంచిది కాదు: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్, జూలై 15 (జనంసాక్షి):** రైతులను కించపరిచే వైఖరి మంచిది కాదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్‌లో నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎన్నికల హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.
యూరియా రైతులకు అందుబాటులో లేకపోవడంతో పాటు యూరియా యాప్ కూడా సరిగా పనిచేయడం లేదన్నారు.



సాగునీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, రెండు రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వం ఉన్నప్పటికీ సమన్వయం లేకపోవడం వల్ల నీటి విడుదల జరగడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలో తరచూ విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మక్తల్ కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం చెల్లించడం లేదని ఆరోపించారు. పైపులైన్ పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని, దీంతో పైపులు పగిలి రైతులకు మరింత నష్టం జరుగుతోందన్నారు.
ఇసుక, మొరం, మట్టి అక్రమ రవాణాతో భారీ టిప్పర్లు రహదారులను ధ్వంసం చేస్తున్నాయని, అభివృద్ధికి తమ మద్దతు ఉన్నప్పటికీ ప్రకృతికి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా శంకుస్థాపనలకే పరిమితమైందని, ఒకే పనికి పలుమార్లు శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులపై ముందుగానే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించి ఉంటే పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉండేదని అన్నారు. సగం సీజన్ పూర్తయిన తర్వాత వరి సాగు చేయొద్దని చెప్పడం రైతులకు ఉపయోగం కాదని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు రౌడీయిజం, గుండాయిజానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను కించపరిచే విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, గుర్లపల్లి సర్పంచ్ గాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వర్ యాదవ్, గార్లపల్లి నర్సింహ రెడ్డి, జుట్ల సాగర్, శివారెడ్డి, గుంటి రఘు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలి: కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 15 (జనంసాక్షి):** రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. కొస్గి మండలం మల్లారెడ్డిపల్లి రైతు వేదిక ముషీఫా లో జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్ర పర్యటన - పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన, "ప్రాజెక్ట్ కె-100"కు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగుచేస్తున్న మల్చింగ్ విధానంలో వంకాయ, పచ్చిమిర్చి సాగు, స్టేకింగ్ విధానంలో టమాట సాగు, అలాగే పూల సాగు (ఫ్లోరికల్చర్) పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులు అవలంబిస్తున్న ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పంటల నిర్వహణ తీరు పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగుతున్న రైతులను అభినందించి, ఇతర రైతులు కూడా ఇలాంటి ఆధునిక సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. అనంతరం ఎల్నినో పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలు, కరువును తట్టుకునే రకాలు, స్వల్పకాలిక రకాలు సాగు చెయ్యాలని సూచించారు మరియు వర్షపు నీటిని ఆదాచేసుకోవడానికి ఫారం పాండ్స్ తవ్వుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన "ప్రాజెక్ట్ కె-100" ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణపేట సక్రియా నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, కూరగాయలు, పూలసాగు వంటి పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి "ప్రాజెక్ట్ కె-100" ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు విజయవంతమైన అమలుకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎల్ నినో దృష్టిలో పెట్టుకుని వేయాల్సిన పంటలపై అవగాహన కల్పించాలన్నారు. పంటల సాగు పై రైతులకు అవసరమైన డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. తాను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని గతంలో పండే పంటలు నేడు పండించలేకపోతున్నారని అన్నారు.

అలాగే ఈ కార్యక్రమంలో కూరగాయల విత్తనాలు, పత్తి విత్తనాలు రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్ల విజయ్ కుమార్ గ్రంథాలయ



చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి ఏడీఏ రామకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ శ్రీధర్, హార్టికల్చర్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, కొస్గి డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు) రేష్మ రెడ్డి, రమేష్, ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు మరియు సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్స్, రైతు సోదరులు పాల్గొన్నారు. అలాగే కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండుమల్ మండలాలకు చెందిన సుమారు 120 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పంటల వైవిధ్యీకరణ, ఆధునిక సాగు పద్ధతులు మరియు ప్రాజెక్ట్ కే 100 ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# అరుదైన రక్తనాళాల వ్యాధికి యశోదాలో విజయవంతమైన శస్త్రచికిత్స

- **20 ఏళ్ల యువతికి పూర్తిస్థాయి ఉపశమనం**

**మహబూబ్‌నగర్,(బ్యూరో) జూలై 15 (జనంసాక్షి):** కాళ్లలో లేదా తొడలో నిరంతర నొప్పి, వాపు కనిపిస్తే దానిని కేవలం కండరాల సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇవి ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ అనే అరుదైన రక్తనాళాల వ్యాధికి సంకేతాలు కావచ్చని తెలిపారు. సకాలంలో గుర్తించి అత్యాధునిక వైద్యం అందిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల శ్రీలత ఎడమ తొడలో తీవ్రమైన నొప్పి, వాపుతో మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో ఆమెకు ఎడమ తొడలో ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ ఉన్నట్లు నిర్ధారించారు. పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో వాస్క్యులర్, ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు సంయుక్తంగా అత్యాధునిక శస్త్రచికిత్స నిర్వహించి వ్యాధిగ్రస్త రక్తనాళాల గుంపును విజయవంతంగా తొలగించారు.

కన్సల్టెంట్ వాస్క్యులర్ అండ్ ఎండోవాస్క్యులర్ సర్జన్ డా. రంజిత్ కుమార్ ఆనందసు, కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ డా. ఎం.వి. చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన ఈ శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. వైద్యుల వివరాల ప్రకారం శస్త్రచికిత్స అనంతరం రోగికి నొప్పి గణనీయంగా తగ్గడంతో పాటు వాపు పూర్తిగా తగ్గిపోయింది. అసాధారణ రక్తనాళాల సమస్య పూర్తిగా తొలగిపోగా, కాలి పనితీరు సురక్షితంగా నిలిచింది. ఎలాంటి ప్రధాన శస్త్రచికిత్స అనంతర సమస్యలు తలెత్తలేదని, ప్రస్తుతం రోగి ఫాలోఅప్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా.రంజిత్ కుమార్ ఆనందసు మాట్లాడుతూ, "ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ అరుదైన రక్తనాళాల వ్యాధి. చాలామంది దీన్ని సాధారణ కండరాల నొప్పి లేదా వాపుగా భావిస్తారు. కానీ సకాలంలో గుర్తిస్తే




అత్యాధునిక వాస్క్యులర్ శస్త్రచికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చు. బహుళ విభాగాల వైద్యుల సమన్వయం ఇలాంటి కేసుల్లో కీలకం" అని తెలిపారు. డా. ఎం.వి. చంద్రమౌళి మాట్లాడుతూ, "వ్యాధిగ్రస్త రక్తనాళాలను తొలగించిన తర్వాత ఆరోగ్యకరమైన కణజాలాన్ని సంరక్షించడం ద్వారా అవయవాల పనితీరు, రూపాన్ని కాపాడవచ్చు" అని వివరించారు. యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ యాజమాన్యం స్పందిస్తూ, కాళ్లలో నిరంతర నొప్పి, వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించింది. అత్యాధునిక వాస్క్యులర్ ఇమేజింగ్, ఆధునిక శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన వాస్క్యులర్ మరియు ప్లాస్టిక్ సర్జన్ల సమన్వయంతో అరుదైన రక్తనాళాల వ్యాధులకు కూడా విజయవంతంగా చికిత్స అందిస్తున్నామని పేర్కొంది. ఈ కేసు ద్వారా సాధారణ కండరాల సమస్యలా కనిపించే లక్షణాల వెనుక కూడా తీవ్రమైన రక్తనాళాల వ్యాధులు దాగి ఉండే అవకాశం ఉందని, సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్సతో శాశ్వత అవయవ నష్టం, వైకల్యాన్ని నివారించవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేశారు.

## సంగారెడ్డి నియోజకవర్గానికి

# తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జిగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి

**సంగారెడ్డి, జూలై 15 (జనంసాక్షి):** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డిని పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నియమించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాడే లక్ష్యంతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, సంగారెడ్డి నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

కాగా, దయాకర్ రెడ్డి నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నాణేలు లభ్యంపై కేసు నమోదు...

**గట్టు, జులై 15 (జనంసాక్షి);** గట్టు మండల కేంద్రంలో పాత గోడ కూల్చిన దాంట్లో లభ్యమైన నాణేల సంఘటనలో తాసిల్దార్ విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు. గోడ కూల్చగా కూలీలకు లభ్యమైన 33 వెండి నాణేలతో పాటు రూ లక్ష నగదు, 9.5 గ్రాముల బంగారం ముక్కను ఇంటి యజమాని శ్యాంసుందర్ జోషి తాసిల్దార్‌కు అప్పగించగా వాటిని పంచనామ నిర్వహించి శ్యాంసుందర్ జోషి నివాసంలో మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు, తాహిల్లర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం వాటిని పోలీసులకు అప్పగించాడని తెలిపారు. అయితే ఇందులో ఇంకా నాణ్యాలు ఉన్నాయని వాటిపై విచారణ చేపట్టాలంటూ తాసిల్దార్ ఫిర్యాదులో తెలిపారని దీని ఆధారంగా తదుపరి విచారణ జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# వర్షాల కోసం కప్పలకు పెళ్లి



**రాజోలి, జులై 15 (జనంసాక్షి):** వర్షాలు కురవక పొలాలు ఎండిపోతుండటంతో రాజోలి మండల కేంద్రంలోని పునరావాస గృహాల రాఘవేంద్ర కాలనీ వాసులు బుధవారం సంప్రదాయ పద్ధతిలో కప్పలకు పెళ్లి చేసి వర్షదేవుడిని ప్రార్థించారు. గ్రామ ప్రజలు రెండు కప్పలను తీసుకొచ్చి శాస్త్రోక్తంగా పెళ్లి జరిపించి, అనంతరం ఊరేగింపుగా గ్రామంలోని ఇంటింటికి తీసుకెళ్లారు. వేపాకులతో అలంకరించిన కట్టెకు కప్పలను కట్టి భజనలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురవక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. త్వరగా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతుల కష్టాలు తీరాలని వర్షదేవుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

# స్నేహితురాలికి.. అండగా పాత విద్యార్థులు



**మహమ్మదాబాద్, జులై15 (జనంసాక్షి):** కష్టకాలంలో తోటి స్నేహితురాలికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. 1989-90,విద్యా సంవత్సరాల్లో మహమ్మదాబాద్ జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్)పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు. తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి కుటుంబ, ఆర్థిక, అనారోగ్య, సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు విషయం తెలుసుకున్న, 1988-89,చదువుకున్న తోటి స్నేహితులు ఆమెకు చేయూత అందించాలని నిర్ణయించారు. స్నేహితులు కలిసి విరాళాలు సేకరించి, బుధవారం నాడు శశికళకు రూ.27,400, నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్టసమయంలో స్నేహితురాలికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈసందర్భంగా భవిష్యత్తులోనూ అవసరమైనప్పుడు ఒకరికొకరు అండగా నిలవాలని తోటిస్నేహితులు సంకల్పం వ్యక్తం చేశారు.

# సీనియర్ న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ మృతికి

## కల్వకుర్తి కోర్టు న్యాయవాదులు సంతాపం

**కల్వకుర్తి,జులై 15,(జనంసాక్షి):**
సీనియర్ క్రిమినల్ న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ మృతికి సంతాప సూచికంగా కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్ట్ ఆవరణలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కోర్టుకు అందించిన సేవలను న్యాయవాదులు కొనియాడారు. వృత్తి ధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించి,ఎంతోమంది నిరుపేదల మన్నలనుపొందారని న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి వెంకట్ గౌడ్ , అమరేందర్, సి .కృష్ణయ్య, వెంకటరమణ, నాగరాజు, జంగయ్య, జయంతి కుమార్, ప్రశాంత్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీసీ నూతన బ్యాంకు భవనాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



- **రైతులకు అత్యాధునిక బ్యాంకింగ్ సేవలు**
- **ఫ్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు**

**బెజ్జంకి, జూలై 15 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీ) నూతన భవనాన్ని మానకొండూరు శాసనసభ్యులు,రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఎన్సిడిసి డైరెక్టర్, మెంబర్ ఆఫ్ లక్నో బర్డ్ నాబార్డ్ సభ్యుడు కొండూరు రవీందర్ రావు,కేడీసీసీ కరీంనగర్ సీఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు మాట్లాడుతూ రైతులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన బ్యాంకింగ్ సేవలను అందించాలనే లక్ష్యంతో సుమారు రూ.1.10 కోట్ల వ్యయంతో ఈ నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. గతంలో స్థలాభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని,ఇప్పుడు విశాలమైన భవనంలో అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు ఒకేచోట అందుబాటులో ఉంటాయని అన్నారు.రైతులకు వ్యవసాయ రుణాలు, పంట రుణాలు,పొదుపు ఖాతాలు,నగదు లావాదేవీలు వంటి సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని,సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.రైతులు సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివని అన్నారు రైతులకు అవసరమైన వ్యవసాయ రుణాలు,ఇతర రుణాలు,బ్యాంకింగ్ సేవల కోసం వచ్చే ప్రజలతో సకాలంలో సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,సహకార సంస్థలు రైతుల నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బెజ్జంకి సర్పంచ్ పెద్దన్న(శ్రీధర్),బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్,ఫ్యాక్స్ సీఈవో శ్రీనివాస్,బెజ్జంకి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ప్రవీణ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,బెజ్జంకి ఉప సర్పంచ్ దుమాల మహేష్,వార్డు మెంబర్లు తిప్పారపు మహేష్,ఎలుగె సతీష్, బోనగాం రమేష్, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# మినీ యూనివర్సిటీగా తార కళాశాల అభివృద్ధి

- **జాతీయస్థాయిలో కళాశాలకు విశిష్ట గుర్తింపు**
- **తారా ప్రభుత్వ కళాశాల 49వ వార్షికోత్సవం**
- **కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రవీణ**




**సంగారెడ్డి బ్యూరో, జూలై 15(జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తార ప్రభుత్వ కళాశాల మినీ యూనివర్సిటీగా అభివృద్ధి చెందిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రవీణ పేర్కొన్నారు. బుధవారం తారా ప్రభుత్వ కళాశాల 49వ వార్షికోత్సవాన్ని కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. 1977 జూలై 15న కళాశాల దాత తారా స్వరూప్ రూ.2 లక్షల కార్పస్ ఫండ్‌తో పాటు 23 ఎకరాల భూమిని విరాళంగా అందించడంతో కళాశాల స్థాపించబడిందన్నారు. అప్పట్లో బీఏ, బీకాం అనే రెండు కోర్సులతో 232 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల, నేడు 46 అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, 10 పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లతో మినీ యూనివర్సిటీగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

తారా ప్రభుత్వ కళాశాల తెలంగాణలో ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన ప్రభుత్వ కళాశాలల్లో ఒకటిగా నిలిచిందని, రాష్ట్రంలోని అత్యుత్తమ 10 ప్రభుత్వ కళాశాలల్లో స్థానం సంపాదించిందని తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయస్థాయిలో కూడా కళాశాలకు విశిష్ట గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లయన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షుడు లయన్ విజయేందర్ రెడ్డి, రీజినల్ చైర్మన్ లయన్ వెంకన్న, రీజినల్ కార్యదర్శి లయన్ వెంకటేశం, ఆదర్శ కార్యదర్శి లయన్ రామప్ప, సభ్యుడు లయన్ ప్రకాష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో 24 గంటలలో నిందితుడి అరెస్ట్

**తూప్రాన్, జులై 15(జనంసాక్షి):**
తాళం వేసిన ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో దాచిన డబ్బులు దొంగతనం చేసిన కేసులు ఒక వ్యక్తిని 24 గంటల్లో అరెస్టు చేసినట్లు నరేందర్ గౌడ్ తెలిపారు .ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుండ్రెడ్డిపల్లి గ్రామంలో గంజి పాండురంగం అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లాడు కూతురు పెళ్లికి తెచ్చిన 7 లక్షల నగదు వెండి వస్తువులు బీరువాలో పెట్టి వెళ్ళాడు. వర్గల్ మండలం అంబర్పేట చెందిన పల్లపు రాజు ఇంటి తాళం పగుల కొట్టి బీరువాల్లో గల నగదు తీసుకెళ్లాడు. అతడు పారిపోతున్న విషయాన్ని గ్రామస్తులు గంజి పాండుకు తెలిపారు. పోలీసులకు సమాచారం రావడంతో ఒసేయ్ గంగరాజు కేసు నమోదు చేసుకొని సమాచారాన్ని డి.ఎస్.పి కి తెలిపారు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అదేకాలతో ఇన్చార్జి సిఐ సైదా నాయక్, ఎస్సై గంగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ద్వారా నేరస్థున్ని గుర్తించి అరెస్ట్ చేసి డబ్బులు స్వాధీనం చేసుకున్నారు .పల్లపు రాజును అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్లల్లో నగదు బంగారం విలువైన వస్తువులు భద్రంగా ఉంచుకోవాలని ఇల్లు ఖాళీగా వదిలి వెళ్లే సమయంలో జాగ్రత్త లు తీసుకోవాలని ఆయన సూచించారు.




విలేకరుల సమావేశంలో ఇన్చార్జి సిఐ సైదా నాయక్, ఎస్ఐ గంగరాజులు పాల్గొన్నారు దొంగతనం చేయించిన కేసులో సిబ్బంది రాజు మహేష్ నర్సింలు చంద్రం ప్రసాద్ సాయిబాబా వెంకటేష్ సతీష్ నారాయణరావు పాష సమర్థ వంతంగా పనిచేశారని వారిని అభినందించారు.

## కోహిర్ చౌరస్తాలో
# 350 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- **రూ.11.20 లక్షల విలువైన బియ్యం, కంటైనర్ స్వాధీనం**




**కోహిర్, జూలై 15 (జనంసాక్షి):**
కోహిర్ చౌరస్తా వద్ద అక్రమంగా తరలిస్తున్న 350 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోహిర్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్‌హెచ్-65పై తనిఖీలు నిర్వహించగా జిజె 18 బీడబ్ల్యూ 5818 నంబర్ గల అశోక్ లేలాండ్ కంటైనర్‌లో ఒక్కోటి 30 కిలోల చొప్పున 1,166 సంచుల్లో సుమారు 350 క్వింటాళ్ల బలవర్ధక పీడీఎస్ బియ్యం లభించింది. దీని విలువ సుమారు రూ.11.20 లక్షలు. వాహనంలో రవాణాకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు, ఈ-వే బిల్లు లేకపోవడంతో బియ్యం, వాహనాన్ని పంచసాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకుని నమూనాలను పరీక్షలకు పంపించారు. విచారణలో డ్రైవర్ రాయ్ చంద్, జగ్గుపర్తి ముక్కటేశ్వరరావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా యజ్ఞవతి రైస్ మిల్ నుంచి బియ్యాన్ని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు తెలిపాడు. పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే ఉద్దేశంతో తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అత్యావశ్యక వస్తువుల చట్టం-1955 సెక్షన్ 3, 7 కింద బియ్యం యజమాని, వాహన యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీరంగూడ గుట్టలో
# ఘనంగా ప్రారంభమైన గుప్త నవరాత్రి ఉత్సవాలు



**అమీన్పూర్, జూలై 15 (జనంసాక్షి):**
బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గుప్త నవరాత్రి (వారాహి) ఉత్సవాలు బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవారికి విశేష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రొఫెసర్ డాక్టర్ మహంతయ్య ఆధ్వర్యంలో దేవీ భాగవత పురాణ ప్రవచనం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధగా ఆలకించారు. అలాగే మహిళా భక్తులు సామూహికంగా లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. గుప్త నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, వేద పండితులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఘనాపూర్ పీఏసీఎస్‌లో చైర్మన్-సీఈఓ విభేదాలు

- **జాయింట్ అకౌంట్ లేక నిలిచిన ఆర్థిక లావాదేవీలు**
- **రికార్డుల మాయంపై సందేహాలు**
- **రూ.8 లక్షల వ్యవహారంపై విచారణకు డిమాండ్**




**కొల్చారం, జూలై 15 (జనంసాక్షి):** కొల్చారం మండలం చిన్నగనాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో చైర్మన్, సీఈఓ మధ్య నెలకొన్న విభేదాలు చర్చనీయాంశంగా మారాయి. ఇద్దరి పేర్లతో జాయింట్ అకౌంట్ తెరవకపోవడంతో సంఘం ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయినట్లు సమాచారం. ఇటీవల సంఘంలో సుమారు రూ.8 లక్షల నిధుల దుర్వినియోగం జరిగిందని మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై ప్రస్తుత చైర్మన్ మంద నాగయ్య స్పందిస్తూ, తనపై వచ్చిన అభియోగాలను ఖండించారు. తాను చేసిన ప్రతి ఖర్చుకు సంబంధించిన వివరాలు మినిట్స్ బుక్‌లు, తీర్మానాలు, బిల్లుల రూపంలో ఉన్నాయని, అయితే ప్రస్తుతం ఆ రికార్డులు సంఘంలో అందుబాటులో లేవని తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలు విచారణలో నిజమని తేలితేనే పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ విషయమై సీఈఓను ప్రశ్నించగా, సంబంధిత రికార్డులన్నింటినీ జిల్లా సహకార అధికారి (డీసీఓ) కార్యాలయానికి అప్పగించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డీసీఓ, చిన్నగనాపూర్ పీఏసీఎస్‌కు సంబంధించిన రికార్డులు తమ కార్యాలయానికి అందినట్లు సీఈఓ పేర్కొన్నారని, ఆ విషయాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. సీఈఓ-చైర్మన్ పరస్పర ఆరోపణలు, జాయింట్ అకౌంట్ లేకపోవడం, కీలక రికార్డులు అందుబాటులో లేకపోవడం వంటి పరిణామాలు సంఘం పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాగా, రూ.8 లక్షల అవినీతి జరిగిందన్న ఆరోపణలపై అధికారిక విచారణలోనే వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

- **కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 15(జనంసాక్షి):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)ను విజయవంతంగా నిర్వహించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమం అమలుపై ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన ఏర్పడిందని, అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తైందని తెలిపారు. ఇప్పటివరకు సగటున 55 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందన్నారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 73 శాతం, ఆందోల్‌లో 65 శాతం, జహీరాబాద్‌లో 61 శాతం, సంగారెడ్డిలో 54 శాతం, పటాన్‌చెరులో 35 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. నిర్ణీత గడువులోపు జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఓటర్లకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా జిల్లావ్యాప్తంగా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లను చైతన్యపరిచి, బీఎల్‌వోలకు సహకరించేలా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడా స్ఫూర్తి ప్రతిభంభించేలా క్రీడా పోటీలు నిర్వహణ

- **ఎస్‌జిఎఫ్ వెబ్సైట్ పోర్టల్ ఆవిష్కరణ**
- **సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు**
- **వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయంతో విజయవంతంగా క్రీడా పోటీలు నిర్వహణ**
- **అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ బ్యూరో, జులై 15 (జనంసాక్షి):**
జిల్లాలో క్రీడా స్ఫూర్తి ప్రతిభంభించేలా సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహణకు వ్యాయామ ఉపాధ్యాయుల సమన్వయం చాలా అవసరమని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. జిల్లా విద్యాధికారి అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని పీడీలు, పీఈటీలతో సమన్వయ కమిటీ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, ఏ ఎం ఓ సుదర్శన్ మూర్తి సంబంధిత పీడీలు, పీఈటీలతో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,ఆగస్టు 25వ తేదీలోపు మండల స్థాయి క్రీడా పోటీలను పూర్తి చేయాలని, అనంతరం సెప్టెంబర్ మొదటి వారం నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమవు



తాయని తెలిపారు. పోటీల నిర్వహణలో నాణ్యత, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి పకడ్బందీగా క్రీడా పోటీలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే, రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎస్ జి ఎఫ్ క్రీడాకారులకు డ్రెస్సులు అందించే విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్‌జిఎఫ్ వెబ్సైట్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ ఆన్లైన్ వెబ్ పోర్టల్ లో క్రీడాకారులకు సంబంధించిన కీలక సమాచారాలతో పాటు గతంలో మెదక్ జిల్లా నుండి ప్రతిభావంతులైన క్రీడాకారుల వివరాలు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమవుతుందన్నారు. క్రీడాకారులు వారికి నైపు



ణ్యం గల పాటలలో ప్రతిభ కనబరచడానికి ఈ పోర్టల్ ఒక వేదికగా నిలుస్తుందన్నారు. అంతకు ముందు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో 4,150 మంది బాలబాలికలు వివిధ క్రీడాంశాలలో పాల్గొన్నారని తెలిపారు. వారిలో 192 మంది రాష్ట్రస్థాయికి, 16 మంది జాతీయ స్థాయికి ఎంపికై జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ సుదర్శనమూర్తి, పీటీల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎస్. నాగరాజు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మధు, శ్రీధర్ రెడ్డి మాధవరెడ్డి, శ్యామ్, రూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 18న ఛలో యువ సంగ్రామ సదస్సు..

- **పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు..**
- **నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం..**
- **పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**



**పటాన్చెరు జులై 15 (జనంసాక్షి):** ఎన్నికల ముందు యువజన ప్రకటనలో (నిరుద్యోగ డిక్లరేషన్) నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానునట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న..నేటికి యువజన సంక్షేమంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతను, రైతులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని పేర్కొంటూ, ఈ యువజన సమావేశం ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుందని ఆయన అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుండి ఐదు వేల మంది యువత సదస్సుకు హాజరు కాబోతుందని తెలిపారు. సర్‌పై అప్రమత్తంగా ఉండండి.. ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి..

ఎస్ ఐ ఆర్ విషయంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు నింపని అర్హులైన ప్రతి ఓటర్ని కలిసి.. దరఖాస్తులు నింపేలా చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఎస్ ఐ ఆర్ అంశంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు అభివృద్ధికి ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలై 18న సంగారెడ్డిలో మెగా జాబ్ మేళా

- **నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా ఉపాధి అధికారి బి.రవికిరణ్ రెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, జూలై 15 (జనంసాక్షి):** జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 18న ఉదయం 10:30 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సంగారెడ్డిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. రవికిరణ్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో స్వతంత్ర మైక్రో ఫిన్ లిమిటెడ్ మరియు క్వెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు నేరుగా ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**ఖాళీల వివరాలు.......**

**ఫీల్డ్ ఆఫీసర్**

**అర్హత:** ఎస్ఎస్సి లేదా అంతకంటే పై విద్యార్హత

వయస్సు: 18--35 సంవత్సరాలు

వేతనం: నెలకు రూ.15,000 నుంచి రూ.20,000

ఖాళీలు: 20

బ్రాడ్‌బ్యాండ్ సంబంధిత ఉద్యోగాలు (అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం)

**అర్హత:** ఇంటర్మీడియట్

**వయస్సు:** 18-35 సంవత్సరాలు

**వేతనం :** నెలకు రూ.23,000

**ఖాళీలు:** 100

అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటా తదితర పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు: 08455-271010.

# హర్షత్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కౌడిపల్లి, జూలై 15,(జనంసాక్షి):** మేదక్ జిల్లా కౌడిపల్లి మండలం మొహద్ నగర్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రాలలో జరిగిన అవకతవకల కారణంగా ఒక చిన్న ఉద్యోగి ఆత్మహత్య చేసుకుని మరణించడం అత్యంత దురదృష్టకరం బాధాకరం అని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, అన్నారు.మా వద్ద ఉన్న ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు. ఈ నేపథ్యంలో ఘటనపై సమగ్రంగా నిష్పాక్షికంగా విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ని అదనపు కలెక్టర్, ని కోరడం జరిగింది అన్నారు. ఇది వెంటనే పరిష్కరించబడకపోతే, రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హర్షిత్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన నీలం మధు



**పటాన్చేరు, జూలై 15(జనంసాక్షి):**
ఆపత్కాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారిందని, నిరుపేదల ఆరోగ్య భద్రతకు ఈ నిధి ఎంతో భరోసానిస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంచంద్రపూర్ గ్రామంలో ఉచిత వైద్యశిబిరం



కోహెడ, జులై 16(జనంసాక్షి): మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం సర్పంచ్ బోలుమల్ల రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలవికాస స్వచ్ఛంద సంస్థ, కరీంనగర్ సన్‌రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సర్పంచ్ లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రమణి, డాక్టర్ వినయ్‌ల ఆధ్వర్యంలో సుమారు 225 మంది గ్రామస్థులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి, అనంతరం రోగులకు 50 వేల రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ రవీందర్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, క్యాంప్ మేనేజర్ రాజేందర్, సతీష్, బాలవికాస కో-ఆర్డినేటర్ అన్నమేరీ , సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన బావిని పూడ్చారు



నిజాంపేట, జులై 15 (జనంసాక్షి): నిజాంపేట మండలం నస్కల్ - రాంపూర్ వెళ్లే రోడ్డు మార్గంలో ఓ మూలమలుపు వద్ద బావి ప్రమాదకరంగా ఉంది. సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకుపోగా, వెంటనే స్పందించి సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, కార్యదర్శి మమత, ఉపసర్పంచ్ దేవరాజ్ లు ప్రమాదకరమైన బావిని పూర్తి వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణికులు భుంపల్లి, సిద్దిపేట ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. కాబట్టి ప్రమాదకరమైన బావిని పూడ్చి వేయడం జరిగిందన్నారు.

## చోరీకి గురైన ఫోన్ల రికవరీ



రాజోలి, జులై 15 (జనంసాక్షి): రాజోలి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని ఫిర్యాదు చేసిన బాధితులకు రాజోలి పోలీసులు ఊరట కల్పించారు. సిఈఐఆర్ పోర్టల్ సాంకేతికత సహాయంతో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.48 వేలుగా ఉంటుందని పోలీసులు తెలిపారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను రాజోలి ఎస్ఐ ఎ.కిరణ్ కుమార్ బుధవారం బాధితులకు అందజేశారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ అన్నారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ల భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రేమ్ కుమార్, కానిస్టేబుళ్లు హుస్సేన్మియా, ప్రహ్లాద్ రెడ్డి పాల్గొన్నారు.

## బిలాల్‌పూర్ గ్రామంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో చెరుకుతోట దగ్ధం

కోహీర్, జులై 15 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని బిలాల్ పూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక ఎకరం చెరుకు తోట పూర్తిగా దగ్ధమైంది. చేనులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగి, పక్కనే ఉన్న చెరుకు తోటకు వేగంగా వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో సుమారు ఒక ఎకరం చెరుకు తోట పూర్తిగా బూడిదవ్వడంతో పాటు, తోటలో ఏర్పాటు చేసిన విలువైన డ్రిప్ సిస్టమ్ కూడా కాలిపోయింది. చేతికొచ్చిన పంట కళ్లముందే కాలిపోవడంతో బిలాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు భూషణం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరుమున్నీరవుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా దక్కకుండా పోవడంతో రైతు భూషణం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు.

## పార్టీలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న నర్సారెడ్డిని సస్పెండ్ చేయాలి

- రాష్ట్ర నాయకుడు చిట్కుల్ మహిపాల్ రెడ్డి
- పీసీసీ అధ్యక్షునికి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత
- రాష్ట్ర రథసారథిని ధిక్కరించే స్థాయి నర్సారెడ్డికి లేదు
- నర్సారెడ్డి పదవులు అమ్ముకోవడం పార్టీకి చెరగని ముద్ర
- ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులకు పెద్దపీట సొంత పార్టీ నాయకులకు తీవ్ర అన్యాయం



మనోహరాబాద్ జులై 16 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చిట్కుల్ మహిపాల్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి బొమ్మ మహేష్ గౌడ్ కు ఆ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. మైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రథసారథి బొమ్మ మహేష్ గౌడ్‌ను ధిక్కరించే స్థాయి నర్సారెడ్డికి లేదని మండిపడ్డారు గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తూ ఇతర పార్టీల నుండి వలస వచ్చిన నాయకులకు పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్న నాయకులను పక్కనపెట్టి డబ్బులకు పదవులు అమ్ముకోవడం సిగ్గుచేటని మహిపాల్ రెడ్డి మరోసారి తీవ్రంగా మండిపడ్డారు.

## గీతంలో ఇండస్ట్రియల్ ఫార్మసీ

- ఎం.ఫార్మ్. కోర్సు 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం

పటాన్చేరు జులై (జనంసాక్షి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ ఫార్మసీ 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్. కోర్సును ప్రారంభించడానికి భారత ఫార్మసీ కౌన్సిల్ (పీసీఐ) ఆమోదించింది. దీనితో పోస్టు గ్రాడ్యుయేట్ విద్య మరింత బలోపేతం కావడంతో పాటు, ఫార్మసీ వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి అవకాశాలు కూడా విస్తరిస్తున్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ చేర్పుతో, స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాలుగేళ్ల బి.ఫార్మ్ కోర్సుతో పాటు ఇండస్ట్రియల్ ఫార్మసీ, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మాస్యూటిక్స్ అనే మూడు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోందని తెలియజేశారు. ఈ కొత్త కోర్సు, ఫార్మాస్యూటికల్ తయారీ, నాణ్యత హామీ, నియంత్రణ వ్యవహారాలు, పారిశ్రామిక పరిశోధన రంగాలలో విద్యార్థులకు ఉన్నత పరిజ్ఞానం, పరిశ్రమ-ఆధారిత నైపుణ్యాలను అందించేలా రూపొందించామన్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాణ్యమైన విద్య, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా తన విద్యాపరమైన ఖ్యాతిని నిరంతరం బలోపేతం చేసుకుంటోందని తెలిపారు. తన విద్యాపరమైన స్థాయిని మరింత పటిష్టం చేస్తూ, ఈ స్కూల్ ఎన్ఐఆర్ఎఫ్ 2025 ర్యాంకింగ్స్ లో ఫార్మసీ విభాగంలో 33వ ర్యాంకును పొందిందన్నారు. ఫార్మసీ ప్రిన్సిపాల్‌గా తన నేతృత్వంలో, ఈ స్కూల్ అనేక ముఖ్యమైన మైలు రాళ్లను సాధించినట్టు ప్రొఫెసర్ శివకుమార్ తెలియజేశారు. ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్ కోర్స ను ప్రవేశపెట్టడం అనేది, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ యొక్క మారుతున్న అవసరాలను తీరుస్తూనే, పరిశోధన, ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణకు దోహదపడే అత్యంత నైపుణ్యం గల ఫార్మసీ నిపుణులను తయారు చేయాలనే అన్నారు.

## 48 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్లకు డా.కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ

- అభివృద్ధే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం
- 68 మంది లబ్దిదారులకు రూ.18.72 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బెజ్జంకి,జులై 15,(జనంసాక్షి): మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మానకొండూరు శాసన సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ముత్తన్నపేట గ్రామంలో గ్రామీణ రహదారుల నిర్మాణం - షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కింద రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రహదారి పనులకు భూమిపూజ చేశారు.అనంతరం బెజ్జంకి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి,శంకుస్థాపన చేశారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 68 మంది లబ్దిదారులకు మొత్తం రూ.18,72,600 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య,ముత్తన్నపేట సర్పంచ్ గుర్రాల అనురాధబాల్ నరసింహారెడ్డి,బైర సంతోష్,ఎర్రల రాజు,బెజ్జంకి వార్డు సభ్యులు బోనగం రమేష్, ఎలిగే సతీష్,లోనే నరసింగరావు,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,బెజ్జంకి ఆలయ మాజీ కమిటీ చైర్మన్ జెల్లా ప్రభాకర్,సంపత్ రెడ్డి,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,అదుకాని నర్సింగం,ఐలేని మహేందర్ రెడ్డి, బోనగిరి శ్రీనివాస్,పొట్లపల్లి ప్రభాకర్,పుర్మ నారాయణ రెడ్డి,చెన్నారెడ్డి,గాజ శ్రీనివాస్,సోనావేని సత్యం,సామాజిక మాధ్యమాల కన్వీనర్ కుంట హరికృష్ణ,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలుపై దృష్టి పెట్టండి

- మండల ప్రత్యేక అధికారి తుల్జా నాయక్

సంగారెడ్డి ప్రతినిధి, జులై 15 (జనంసాక్షి): మండలంలో సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కంది మండల ప్రత్యేక అధికారి తుల్జా నాయక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండలంలోని అన్ని శాఖల పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, శాఖల మధ్య సమన్వయంపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... మండలంలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వ్యవసాయం, వైద్య ఆరోగ్య సేవలు, పశుసంవర్ధక, విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, మహిళా , శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.



ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, మండల విద్యాధికారి, వైద్యాధికారి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్, సెర్ప్ ఏపీఎం, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, పశు వైద్యాధికారి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌ను పకడ్బందీగా అమలుచేయాలి

- మెదక్ జిల్లాలో 67.08 శాతం ఎస్ఐఆర్ నమోదు
- కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ బ్యూరో, జూలై 15 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 67.08 శాతం ఎస్ఐఆర్ నమోదు పూర్తయ్యిందని తెలిపారు.

అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా, అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే, ఫీల్డ్ వెరిఫికేషన్, దరఖాస్తుల పరిశీలన వంటి ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అందిన దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు.

ఓటరు జాబితా స్వచ్ఛతను కాపాడేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తూ పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.



# ప్రభుత్వాసుపత్రులలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- నూతన బిల్డింగ్లను వెంటనే ప్రారంభించాలి
- సంగారెడ్డిలో ఎమ్మారై ఏర్పాటు చేయాలి
- కనీస సౌకర్యాలు కల్పించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ పాండుకు వినతిపత్రం

**సంగారెడ్డి, జులై 15 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రులలో ఖాళీగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ పండు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరువు జహీరాబాద్ ప్రాంతాల్లో నూతనంగా నిర్మితమై ఉన్న ప ఆస్పత్రుల బిల్డింగ్‌లు వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. బిల్డింగులు పూర్తయి సంవత్సరం గా వస్తున్న ఎందుకు ప్రారంభించడం లేదా అని అన్నారు సౌకర్యాలు లేక ఇక్కడ పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ ఆపరేషన్ చేయలేకపోతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే విడిపోయిన దృష్టి పెట్టి ప్రారంభించాలని అన్నారు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన బిల్డింగ్ యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. సంగారెడ్డిలో ప్రభుత్వ ఆసుపత్రి లో ఎమ్మారై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంచి నీళ్లు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కంది ప్రభుత్వాసుపత్రిని అప్గ్రేడ్ చేసి ఎమర్జెన్సీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు జిల్లావ్యాప్తంగా ాఎజ కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా సూదులు మందులు కురదలో రాకుండా చూడాలని అన్నారు జహీరాబాద్ లో ఖాళీగా ఉన్న 30 డాక్టర్ పోస్టులను 40 సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలని మందులు సరఫరా చేయాలని అన్నారు ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కారం చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్ సాయిలు, నర్సిములు, నాయకులు కృష్ణ,అశోక్,వాజీద్ అలీ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

- తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్ పర్సన్
- టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి రమేష్

శివ్వంపేట జూలై 15 జనంసాక్షి : సౌమ్యశీలి, మృదు స్వభావి, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్పర్సన్ బండి రమేష్ సమీప భవిష్యత్తులోనే ఉన్నతమైన పదవి చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలంగాణ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో వేలాది మందిగా తరలివచ్చిన అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు, బంధువుల సమక్షంలో అభిమానుల కేరింతల మధ్య బుధవారం తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్ పర్సన్, టీపీసీ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ జన్మ దిన వేడుకలకు తెలంగాణ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాల్ అలాగే మల్టీ ప్లెక్సెస్ వ్యాపార భాగా స్వామి అయిన కల్లూరి హనుమంత్ రావు, మరో వ్యాపార భాగస్వామి తేరాల విరుపక్షా, వారి ఉమ్మడి స్నేహితుడు, బండి రమేష్ ముఖ్య అనుచరుడు రఘునాథ్ రెడ్డి తదితర పెద్దమనుషులు బండి రమేష్ జన్మదిన వేడుకలు హాజరై పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. భగవంతుని అనుగ్రహంతో బండి రమేష్ నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన భారీ కేకును ఆయన పలు రాజకీయ పక్షాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానుల కోలాహలం, పటాకుల భారీ శబ్దాల మధ్యాన, బెలూన్లు ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీపీ సీసీ ఉపాధ్యాక్షులు, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడం గొప్పతనం కాదని, ఇచ్చిన పదవికి వన్నె తీసుకు వచ్చే విధంగా పనిచేసానన్నారు. కమ్మ సామాజిక వర్గంతో పాటుగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుకు వెళ్లేందుకు తన వంతు తోడ్పాటున అందిస్తానని బండి రమేష్ పునరుద్ఘాటించారు. ఈ జన్మదినం కార్యక్రమంలో బండి రమేష్ కుటుంబ సభ్యులు, పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయన అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.



## హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .కృష్ణ

**నాగర్ కర్నూల్, జూలై 15 (జనంసాక్షి):** మారుమూల గ్రామాలలో, చెంచు పెంటలలో, ఆవాసాలలో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ తెలిపారు. బుధవారం నాడు నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం పై డిఎంహెచ్ఓ డాక్టర్ కే.కృష్ణ ఆధ్వర్యంలో ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే. కృష్ణ మాట్లాడుతూ, ముఖ్యంగా చెంచు ఆవాసలలో, మారుమూల గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా ఈ శిబిరాలలో హెచ్ఐవి ఇన్ఫెక్షన్స్ సోకే అవకాశం గల వలస కార్మికులకు, లారీ డ్రైవర్లకు, నిర్మాణ కార్మికులకు తప్పనిసరిగా హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించను సూచించారు. నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) సూచించిన 95-95-95 కార్యక్రమ లక్ష్యాల సాధనలో విశిష్ట ప్రతిభ సాధించడంలో సమిష్టిగా పనిచేసిననాగర్ కర్నూల్ జిల్లాలోని కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఫీక్, డాక్టర్ కే. రవికుమార్, జిల్లా దిశా మేనేజర్ రమేష్ కుమార్, డిడిఎం సాయికుమార్, రవీందర్ రెడ్డి వివిధ జిల్లా ఆస్పత్రి పాల్గొన్నారు.

## కొండపోచమ్మ నుండి నీటిని విడుదల చేయాలి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్



**వెల్దుర్తి, జులై 15 (జనంసాక్షి):** కొండపోచమ్మ సాగర్ నుండి నీటిని విడుదల చేయాలని మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. రైతులు పండిస్తున్న పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.... ఎండిపోతున్న పంట పొలాలను చూసి రైతులు ఆందోళనకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొండపోచమ్మ సాగర్ నుండి హల్ది వాగులోకి నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపక్షంలో విఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. లక్ష కోట్లు వెచ్చించి కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని వారన్నారు. రైతుల బాధలను ప్రభుత్వం పట్టించుకోకుండా ఎగతాలు చేస్తూ రక్తం చలిత పంటలు పండుతాయని అనడం విడ్డూరంగా ఉందని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వంచ భూపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అశోక్ గౌడ్ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగి కృష్ణ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## సర్ ప్రక్షాళనను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు



**న్యాల్‌కల్, జూలై 15, (జనంసాక్షి) :** మండలంలో కొనసాగుతున్న సర్ "ప్రక్షాళన" కార్యక్రమాన్ని మండలానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో.. మండలంలోని న్యాల్ కల్, చినిగేపల్లి, ఆత్మూర్, ఇబ్రహీంపూర్, హుమ్నాపూర్,చాల్కి రాఘవపూర్, హుస్సేన్ నగర్, చీకుర్తి, అమీరాబాద్, కాకిజనవాడ గ్రామాల్లో కొనసాగుతున్న "సర్ ప్రక్షాళన" కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాలకు చెందిన బిఎల్ఓ లు, బిఎల్ఏలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఓటర్లు గల్లంతు కాకుండా సంబంధిత అధికారులు, స్థానిక పార్టీ శ్రేణులు దృష్టి సారించాలని పార్టీ అధ్యక్షుడు సూచించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సిద్ధి లింగయ్య స్వామి, సుధాకర్, దత్త రెడ్డి, గౌసోద్దీన్, గుణవంతు పాటిల్, వైద్యనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ (బి) పాఠశాలలో సౌకర్యాల కల్పనపై సంతృప్తి

- మరింతగా మెరుగైన విద్యను అందించాలని ఎంపీడీఓ సూచన



**న్యాల్‌కల్, జూలై 15, (జనంసాక్షి) :** మండలంలోని మిర్జాపూర్ (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు సౌకర్యాల కల్పనపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి షాగుప్త ఇర్ఫత్ సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల విద్యాధికారి మారుతి రాథోడ్‌తో కలసి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం, శౌచాలయాలు, పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులనుతో కలిసి మధ్యాహ్నభోజనాన్ని స్వీకరించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థునులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న సౌకర్యాల ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ కుమార్, అధ్యాపక బృందం హాజరయ్యారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**వెల్దండ, జులై 15 (జనంసాక్షి) :** మహిళల ఆర్థిక అభివృద్ధి, మహిళా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో మహిళా సమైక్య భవనంతో పాటు ఇందిరమ్మ గృహప్రవేశాల్లో పాల్గొని ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కేశమల్ల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతమిస్తుందని, సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సులోచన, రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరికృష్ణ నాయక్, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి,నాయకులు పూల్ సింగ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పగండలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ,జూలై 15(జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను, హైమాస్ట్ లైట్లు, హాక రైతు సేవా కేంద్రం, సిసి రోడ్లను, అనంతరం ఆవును ఎత్తే పరికరాన్ని పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ మొక్తాల రమేష్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామ ప్రజలు, మహిళలు ఘనంగా ఎమ్మెల్యేకు మంగళ హారతులతో స్వాగతం పలికారు.అంతకుముందు ఎమ్మెల్యే గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి , నూతన యూనిఫామ్ బట్టలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వాడవాడల అభివృద్ధి పనులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, బొల్లంపల్లి సర్పంచ్ సతూరి ప్రసాద్ గౌడ్,ఉప సర్పంచ్ దేరంగుల పద్మ, యువ నాయకులు రమేష్, ఆలేటి విద్యాసాగర్.ఎం.సి.యు చైర్మన్ కానుగుల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేనేతకు చేయుత నందిస్తాం...

- **కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి షేక్షావలి ఆచారి**



**అయిజ, జులై 15 (జనంసాక్షి):** చేనేత సహకార సంఘం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మున్సిపల్ కౌన్సిలర్ షేక్షావాలి ఆచారి అన్నారు. అయిజ పట్టణంలో చేనేత సహకార సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డాన్ వీరన్న అధ్యక్షతన మరియు ఉపాధ్యక్షులకు డైరెక్టర్లకు కాంగ్రెస్ పార్టీ తరపున ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలీ ఆచారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి చేనేత సహకార సంఘంకు రావలసిన నిధులు ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ పథకాల విషయంలో కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా ముందండి సహకరిస్తామని తెలిపారు.

గత పాలనలో వెనకబడిన ఈ యొక్క సహకార సంఘాన్ని ఇప్పుడున్న సంఘ సభ్యులు అందరూ కృషితో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. అంతేగాక చేనేత సహకార సంఘం 1951లో ఏర్పడి జిల్లాలోనే అగ్రగామిగా ఉన్న అయిజ పట్టణలో ఉన్న చేనేత కార్మికులకు, అందాల్సిన సదుపాయాలన్ని ప్రభుత్వ తరపున వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మున్సిపల్ కౌన్సిలర్లు మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ బాషా, కొత్తగా ఎన్నుకోబడి న చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు షర్ఫుద్దీన్, కార్యదర్శి బసవరాజు, కోశాధికారి వెంకటేశు, డైరెక్టర్లు కొండ, రాజశేఖర్, శైలజ, రియాజ్, మద్రాస్ లక్ష్మి లకు అక్కడికి వచ్చిన చేనేత కార్మికులు సభ్యులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ,మైనారిటీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది



సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి, "చదువే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. సంక్షేమ పథకాలు కొంతవరకే ఉపయోగపడతాయి. కానీ విద్య జీవితాన్నే మార్చేస్తుంది" అని అన్నారు. గత పదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. తెలంగాణ కోసం విద్యార్థులు చేసిన త్యాగాలకు తగిన గౌరవం గత పాలకులు ఇవ్వలేదని, ఉస్మానియా విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలను కూడా నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది, 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్న సీఎం, ప్రభుత్వ ఉపాధ్యాయుల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించామని, ఉపాధ్యాయుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ విద్యారంగం జాతీయ స్థాయిలో 35వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరడం అందుకు నిదర్శనమని వివరించారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల స్వరూపం మారుతోందని, విద్యార్థులకు సాంకేతిక విద్యతో పాటు జర్మన్, జపనీస్, దక్షిణ కొరియా భాషలపై కూడా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విదేశీ విద్యా విధానాల అధ్యయనం కోసం గత ఏడాది 50 మంది ఉపాధ్యాయులను పంపామని, ఈ ఏడాది 150 మందిని విదేశాలకు పంపనున్నట్లు తెలిపారు.

ఈ విద్యా సంవత్సరంనుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ 'తెలంగాణ కిట్' పేరుతో తొమ్మిది రకాల వస్తువులు అందజేస్తామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. "ప్రభుత్వ పాఠశాలలో చదివి నేనే ముఖ్యమంత్రి అయ్యాను. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినని గర్వంగా చెప్పుకుంటాను" అని సీఎం పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని డాక్టర్లు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిపాలనా అధికారులు కావాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలో కొత్త క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. చదువులో వెనుకబడిన వారు క్రీడల్లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని, మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తి జీవంజీ వంటి క్రీడాకారులు అందుకు ఉదాహరణలని పేర్కొన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాకు ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలను మంజూరు చేశామని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోందని తెలిపారు. పాలమూరు ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొత్తకోట జెడ్పీ బాలికల పాఠశాలకు నూతన భవనం నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యూనిఫాంలు, షూస్, మధ్యాహ్న భోజన పథకం బలోపేతం, త్వరలో అల్పాహార పథకం అమలు వంటి చర్యలు చేపట్టిందని వివరించారు. దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి పలు ప్రాజెక్టులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తాయపల్లి అభివృద్ధికి మరో ముందడుగు



**వనపర్తి రూరల్, జూలై 15, (జనంసాక్షి):** వనపర్తి మండలం దత్తాయపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం శంకుస్థాపనలు, భూమిపూజలు నిర్వహించారు. రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనం, గోదాములు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతన గృహాలు నిర్మించుకున్న ఎనిమిది మంది లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గతంలో గుడసెలు, రేకుల ఇళ్లు, అద్దె ఇళ్లలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దత్తాయపల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.7 కోట్ల విలువైన పనులు మంజూరయ్యాయని, రహదారులు, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర అవసరాలను దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ కిషన్ నాయక్, మాజీ ఎంపీపీలు శంకర్ నాయక్, కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఆసుపత్రిలో రెండు డయాలసిస్ యూనిట్ల ప్రారంభం

- **ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
- **మొత్తం యూనిట్లు ఏడుకు.. మెరుగైన వైద్య సేవలకు ఊతం**



**కల్వకుర్తి,జూలై 15,(జనంసాక్షి):** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు డయాలసిస్ యూనిట్లను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిబుధవారం ప్రారంభించారు. ఈ రెండు యూనిట్లు అందుబాటులోకి రావడంతో ఆసుపత్రిలో మొత్తం డయాలసిస్ యూనిట్ల సంఖ్య ఏడుకు చేరింది. దీంతో నియోజకవర్గంలోని మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన,సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోయినా పట్టించుకోరా...

- ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంతో బాలికకు తీవ్ర అస్వస్థత..?
- బాధిత కుటుంబం ఫిర్యాదుతో మొక్కుబడిగా తనిఖీలు... ప్రజల ఆగ్రహావేశాలు

**మెదక్ బ్యూరో, జులై 15 (జనంసాక్షి):** ఆర్ఎంపీ వైద్యుడి చికిత్స బాలిక ప్రాణాల మీదకు తెచ్చింది. అవసరం లేకున్నా స్టెరాయిడ్ ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల తీవ్ర అలర్జీతో అస్వస్థత పాలై నెల రోజులుగా పెద్ద ఆసుపత్రుల్లో కొన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది... గతంలో కూడా ఈ ఆర్ ఏం పి డాక్టర్ నిర్వాకంతో ఇద్దరు, ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా అడపా... దడపా జరిమాన చెల్లించి అదే తీరున వైద్యం చేస్తూ ప్రాణాలు బలికొంటున్నాడు. బాధిత కుటుంబీకులు అధికారులకు పిర్యాదు చేస్తే అమ్యామ్యాలు తీసుకుని మొక్కుబడి తనిఖీలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి.



**ప్రాణాలు హరిస్తున్న మీనా ప్రథమ చికిత్స కేంద్రం...**

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలోని మీనా ప్రథమ చికిత్సా కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యం వల్ల తమ కుమార్తె తీవ్ర అనారోగ్యానికి గురైందని ఆరోపిస్తూ బాధితురాలి తండ్రి కుసంగి దుర్గయ్య జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జ్ఞానేశ్వర్‌తో పాటు కొల్చారం ఎస్ఐ అహ్మద్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొల్చారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, పైతర సర్పంచ్ రవితేజ రెడ్డి, పైతర గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి మద్దతు తెలిపారు.

మరుసటి రోజు శరీరమంతా దద్దుర్లు మరింత తీవ్రంగా వ్యాపించాయని ఫోన్ ద్వారా తెలియజేసినా, అదే సమాధానం ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పరిస్థితి విషమించడంతో రెండు రోజుల తర్వాత బాలికను హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించినట్లు తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు బాలికను పరీక్షించిన అనంతరం, సకాలంలో సరైన వైద్యం అందక పోవడం వల్లే ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించినట్లు తెలిపారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రస్తుతం కూడా బాలిక ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని పేర్కొన్నారు. ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితురాలి తండ్రి దుర్గయ్య అధికారులను కోరారు.

**ఈఆర్ఏంపి వైద్యంతో ఇద్దరు మృతి...**

ఇదే ఆర్ఎంపీ వైద్యుడి చికిత్సతో రెండు సంవత్సరాల క్రితం రంగంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ కుమారుడు మొబషీర్ కిడ్నీలు చెడిపోయి ప్రాణాలు కోల్పోయాడు. ఆరు నెలల క్రితం రంగంపేట గ్రామానికి చెందిన కటికే మదార్ వైద్యం వికటించి మృతి చెందగా గ్రామ సర్పంచ్ విజయ్ ఆధ్వర్యంలో పంచాయంతి నిర్వహించి జరిమాన చెల్లించినాడు. ఆరు నెలల క్రితం ఓ మహిళకు డెలివరీ చేస్తే పాప పుట్టి ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు ఆరోపించారు. అస్వస్థకు గురైన బాలిక కుటుంబీకుల పిర్యాదు తో మంగళవారం కొల్చారం మెడికల్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రంగంపేట లోని మీనా ప్రథమ చికిత్స కేంద్రానికి రాగ, తాళం వేసిన ఆర్ ఏం పి డాక్టర్ ఫోన్ స్విచ్చాఫ్ చేసి పరారీలో ఉన్నాడు. ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ సంపత్

**కోహెడ, జూలై 15(జనంసాక్షి):** మండలంలోని మైసంపల్లి గ్రామంలో కేంద్ర మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంజూరు చేయించిన 15 లక్షల నిధులతో సిసి రోడ్ పనులను బుధవారం సర్పంచ్ పకిడే సంపత్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు , బీజేపీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్, పాలకవర్గ సభ్యులు నేటికి 35 లక్షల రూపాయల నిధులను గ్రామానికి ఇచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లబోయిన రాజ్ కుమార్, వార్డు సభ్యులు వేముగంటి సాయి శంకర్,లింగంపల్లి రవీందర్, ఇటబోయిన సమ్మక్క, బాషిపల్లి పద్మ,భాశంపల్లి పుష్పలత, ఎనగందుల శ్రీనివాస్,జెట్టి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి బాబు, సిద్దిపేట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం, బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్,మండల కార్యదర్శి బొమ్మగానీ రంజిత్ కుమార్,నాయకులు మ్యాకల సురేందర్ రెడ్డి, పిల్లి నర్సయ్య, రాగుల మహేష్, గ్రామశాఖ బీజేపీ కత్తెర శ్రీనివాస్, పార్టీలకు అతీతంగా గ్రామంలోని నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ రవీందర్, సంగం శ్రీనివాస్, ఇటబోయిన అశోక్,పుప్పాల కేదారి, భాష్యం పెల్లి అశోక్, తగరపు సంపత్, పుప్పాల రాములు, పుప్పాల సమ్మయ్య, కుసుంబా రాశ్వర రావు, జెట్టి రాజయ్య,మారెళ్ళ వెంకన్న, గాలి పెల్లి రాజు, లింగంపల్లి తిరుపతి, గోలి సత్తయ్య, పడాల సోమయ్య, ఎలగందుల లక్ష్మణ్, శ్రీనివాస్, ఎలగందుల పోశయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామాలలో సర్పంచ్‌లు ప్రజలకు అందుబాటులో వుండాలి

- మాజీ మంత్రి హరీష్ రావు

**మెదక్ మున్సిపాలిటీ, జులై 15 (జనంసాక్షి):** గ్రామాలలో సర్పంచులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు. బుధువారం హవెలి ఘనపూర్ సర్పంచ్‌లు హైదరాబాద్ లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సర్పంచులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ..పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధితో పాటుపార్టీబలోపేతనికి సర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ..

ప్రజలతో నిరంతరం పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలనిసూచించారు. కలిసిన వారిలో ఘనపూర్ సర్పంచ్ మేకల సాయిలు, కొత్తపల్లి సర్పంచ్ నర్లసాయిలు, సుల్తాన్‌పూర్ సర్పంచ్ కాట్రోత్ రమేష్, సర్దన సర్పంచ్ వినోద్ సతీష్, గంగాపూర్ సర్పంచ్ లావణ్య యాదగౌడ్‌తో పాటు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# డిజిటల్ తరగతులతో మెరుగైన విద్య అందుతుంది

**కౌడిపల్లి జూలై 16,(జనంసాక్షి):** వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంతో పాటు డిజిటల్ తరగతుల ద్వారా మెరుగైన విద్యను అందించాలని కౌడిపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులను మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి, పాఠశాల కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యా రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తూ డిజిటల్ తరగతులను అందుబాటులోకి తీసుకువచ్చిందని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.



# గండీడ్ పీఏసీఎస్‌కు కొత్త సారథ్యం

- బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం

**గండీడ్, జూలై15 (జనంసాక్షి):** గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్)నూతన పాలకవర్గం బుధవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. పీఏసీఎస్ చైర్మన్‌గా కమతం శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి,డైరెక్టర్ గా వెన్నచెడు గ్రామానికి చెందిన, బోయిని పుష్పలత– గోపాల్,పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈకార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ(ఎస్ఐఆర్)చైర్మన్ డాక్టర్ టి.రామ్మో హన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని సూచించారు.గండీడ్ పీఏసీఎస్ జిల్లా వ్యాప్తంగా అతిపెద్ద సహకార సంఘాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని,దీన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ సహకార సంఘంగా తీర్చిదిద్దేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గండీడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతలక్ష్మి రెడ్డి,మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ,మాజీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి,టీపీసీసీ సభ్యుడు నర్సింగరావు,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ముకుంద్,కొత్త నారాయణ,భాష,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



# ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం..

**నారాయణఖేడ్, జూలై 15 (జనంసాక్షి):** ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవాన్ని పురస్కరించు కుని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల మరియు భారత్‌కేర్స్–ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ సంయుక్తంగా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం కీలక ముందడుగు వేశాయి. భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన ఆధునిక డిజిటల్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఇరు సంస్థలు అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యంతో కళాశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, డేటా విశ్లేషణ (డేటా ఆన్లైన్ టికెట్), సైబర్ భద్రత (సైబర్ సెక్రెటరీ), క్లౌడ్ కంప్యూటింగ్ (కుడ్డు కంప్యూటింగ్), డిజిటల్ అక్షరాస్యత, వృత్తిపరమైన నైపుణ్యాలు, ఉద్యోగ సంసిద్ధత వంటి పలు రంగాల్లో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందించనున్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ ప్రమాణాల ధ్రువపత్రాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కూడా విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ మాట్లాడుతూ.. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య చేరువ కావడంతో పాటు పరిశ్రమలు కోరుకునే ఆధునిక నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.



# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- తహసిల్దార్ విజయలక్ష్మి

**వెల్దుర్తి, జులై 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని కుకునూర్ మన్నేవారు జలాల్పూర్ మంగల్ పార్టీ గ్రామాలలో సర్ ప్రక్రియను బుధవారం తహసిల్దార్ విజయలక్ష్మి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 33 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని మండలంలో 25077 ఓటర్లు ఉన్నారని ఇప్పటివరకు 60 శాతం పై చీ లుకు సర్ సర్వే పూర్తయిందని తాసిల్దార్ తెలిపారు 20వ తేదీ వరకు సర్ సర్వే పూర్తి చేయాలని బిఎల్ఓ లకు తాసిల్దార్ సూచించారు ఓటర్ జాబితాలో ఉన్న అందరూ సర్ ఫారాలను పూర్తిచేసి ఆన్లైన్లో చేయుటకు సహకరించాలని తహసిల్దార్ కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ తో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు



# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**మెదక్ జులై 15 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని 12వ వార్డు జర్నలిస్టుల కాలనీలో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.1 కోట్ల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతిరాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ డీఈఈ సత్యనారాయణతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టుల కాలనీలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, మెట్రో పాసులపై సత్వర నిర్ణయం తీసుకోవాలె

- ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకోవాలి
- సమాచార భవన్ ముందు టీడబ్ల్యూజేఎఫ్ మహాధర్నా




హైదరాబాద్-జనంసాక్షి : తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్' (టీడబ్ల్యూజేఎఫ్) గర్జించింది. బుధవారం హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్‌లో ఉన్న సమాచార శాఖ కమిషనరేట్ (సమాచార్ భవన్) ఎదుట జర్నలిస్టులు భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిగా తరలివచ్చిన జర్నలిస్టులతో మసాబ్ ట్యాంక్ పరిసరాలు నినాదాలతో హోరెత్తాయి. ఈ సందర్భంగా నిరసనను ఉద్దేశించి ఫెడరేషన్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకుని ఈ సమస్యలను కొలిక్కి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చిన విధంగా 'ఫ్యూచర్ సిటీ'లో ఇళ్ల స్థలాల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ఇందుకు సంబంధించి క్యాబినెట్ సబ్ కమిటీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ మీడియా అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ వ్యవహారశైలిపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో పక్షపాతం చూపిస్తున్నారని, అర్హులైన జర్నలిస్టులకు కార్డులు నిరాకరిస్తూ, తమకు నచ్చిన వారికే కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. యూనియన్ల పేరిట విభజన రాజకీయాలు చేయడం తగదని, అకాడమీ జర్నలిస్టులందరి సంక్షేమానికి బాధ్యత వహించాలని సూచించారు. స్టేట్ లెవల్ కమిటీల్లో అనధికారిక వ్యక్తులను తొలగించి, పారదర్శకంగా విచారణ చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతృత్వ పోకడలు సాగవని హెచ్చరించారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే.. :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా పూర్తిస్థాయిలో నగదు రహిత హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఆర్టీసీ బస్సులతో పాటు మెట్రో రైలులోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం ప్రధానికి సీఎం లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మహాధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. డీజేఎఫ్ టీ ప్రధాన కార్యదర్శి మస్తాన్, ఉపాధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, బి. రాజశేఖర్, కార్యదర్శులు గంద్ర నవీన్, ఇ. చంద్రశేఖర్, సలీమా, గుడిగ రఘు, మాణిక్ ప్రభు, నిరంజన్, వెంకటేష్, దామోదర్ తమ గళాన్ని వినిపించారు. హెచ్‌య్యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, శ్రీనివాస రెడ్డి, నాయకులు దువ్వా సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, మేడ్చల్ జిల్లా ప్రతినిధులు మల్లేష్ గౌడ్, రవి నాయక్, హరి ప్రసాద్, సూర్యాపేట జిల్లా నుంచి ఐ. రాంబాబు, బి. రాంబాబు, నాగర్ కర్నూల్ నుంచి వెంకటస్వామి, రాంచందర్, వనపర్తి అధ్యక్షుడు రాము, జ్ఞానేశ్వర్, జోగులాంబ గద్వాల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జాన్, రంగముని తమ మద్దతు తెలిపారు. మహిళా జర్నలిస్టుల తరపున శశికళ, విజయ, మణిమాల, రాణితో పాటు రేనయ్య, భాస్కర్, జేఎన్ జే నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే కల్తీకి అసలైన అడ్డుకట్ట

**కల్తీ సామాన్యుణ్ణి ఆరోగ్యం, ఆర్థికాన్నీ దెబ్బతీస్తున్న నాణ్యతలేని ఉత్పత్తులు**

నేటి సమాజంలో కల్తీ అనేది కేవలం ఆహార పదార్థాలకే పరిమితం కాలేదు. మనం తినే ఆహారం నుంచి, తాగే నీరు వరకు, వాడే మందుల నుంచి, రోజువారీ వినియోగ వస్తువుల వరకు అనేక రంగాల్లో నాణ్యతలేని ఉత్పత్తులు విస్తరిస్తున్నాయి. ఫలితంగా ప్రజల ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటున్నాయి. నేటి సామాన్యుడు పెరుగుతున్న ధరలతో ఇప్పటికే కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నాడు. సంపాదన తక్కువ, ఖర్చులు ఎక్కువ. అలాంటి పరిస్థితుల్లో "తక్కువ ధరకు వస్తే చాలు" అనే ఆలోచనతో వస్తువులను కొనుగోలు చేస్తున్నాడు. కానీ తక్కువ ధర కోసం తీసుకున్న ఆ నిర్ణయమే కొన్నిసార్లు జీవితాంతం బాధను మిగులుస్తోంది. ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. కల్తీ పాలు, నూనెలు, మసాలా దినుసులు, తీపి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, తేనె వంటి అనేక ఆహార పదార్థాల్లో కల్తీ పెరుగుతోంది. ఇవి శరీరంలో నెమ్మదిగా విషంలా పనిచేసి మధుమేహం, గుండెజబ్బులు, కాలేయ సమస్యలు, మూత్రపిండాల వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. ఆరోగ్యం క్షీణించిన తర్వాత సామాన్యుడు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ తన సంపాదించిన డబ్బును వైద్య ఖర్చులకే వెచ్చించాల్సి వస్తోంది. చికిత్స కోసం విలువైన సమయం, శ్రమ, డబ్బు అన్నీ కోల్పోతున్నాడు. చివరికి తక్కువ ధరకు కొన్న వస్తువు వల్ల ఎక్కువ నష్టాన్ని చవిచూస్తున్నాడు. ఆహార పదార్థాలే కాదు, గృహోపకరణాలు, విద్యుత్ పరికరాలు, ప్లాస్టిక్ వస్తువులు, దుస్తులు, బొమ్మలు, సౌందర్య సాధనాలు, నిర్మాణ సామగ్రి వంటి అనేక వస్తువులు కూడా నాణ్యత లేకుండా మార్కెట్లోకి వస్తున్నాయి. ఇవి కొద్ది రోజుల్లోనే పాడై చెత్తగా మారిపోతాయి. దీంతో వినియోగదారుడు మళ్లీ కొత్త వస్తువులు కొనాల్సి వస్తుంది. ఇది వ్యక్తిగత ఆర్థిక నష్టమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా పెంచుతోంది. ప్రజల ఆర్థిక బలహీనతను కొందరు వ్యాపారులు అవకాశంగా మలుచుకుంటున్నారు. నాణ్యత లేని ముడి పదార్థాలతో వస్తువులు తయారు చేసి, ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో మార్కెట్లో విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు. కొందరు నకిలీ బ్రాండ్ పేర్లతో ప్రజలను మోసం చేస్తున్నారు. నిజాయితీగా వ్యాపారం చేసే వారు నష్టపోతుండగా, అక్రమంగా సంపాదించే వారికి అవకాశాలు పెరుగుతున్నాయి. కల్తీని పూర్తిగా అరికట్టడం కష్టమే కావచ్చు. కానీ కఠినమైన చట్టాల అమలు, నిరంతర తనిఖీలు, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించే విధానం, నేరస్థులకు వేగవంతమైన శిక్షలు ఉంటే పరిస్థితిలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చు. అలాగే వినియోగదారుల్లో అవగాహన పెరగడం కూడా అత్యంత అవసరం. ప్రజలు కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. కొనుగోలు చేసే వస్తువుల తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత గుర్తులు, తయారీదారు వివరాలు పరిశీలించాలి. అనుమానాస్పదమైన వస్తువులను కొనకుండా ఉండాలి. బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. కల్తీ లేదా నాణ్యతలేని వస్తువులు కనిపిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి. ప్రభుత్వ శాఖలు, ఆహార భద్రత అధికారులు, వినియోగదారుల సంఘాలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. కల్తీ ఉత్పత్తులను కొంతవరకైనా అరికట్టాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. అందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఎవరైనా ఆహార పదార్థాలు, మందులు లేదా ఇతర వస్తువుల నాణ్యతపై అనుమానం వ్యక్తం చేస్తే, వెంటనే ఆ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ఉండాలి. ఆ యాప్‌లో వస్తువు ఫొటోలు, వీడియోలు, కొనుగోలు చేసిన బిల్లు, దుకాణం పేరు, చిరునామా, కొనుగోలు చేసిన తేదీ, లొకేషన్ వంటి వివరాలను నమోదు చేసే సౌకర్యం కల్పించాలి. ఫిర్యాదు నమోదు అయిన వెంటనే అది సంబంధిత ఆహార భద్రత, వినియోగదారుల పరిరక్షణ లేదా ఇతర తనిఖీ అధికారులకు చేరేలా వ్యవస్థ రూపొందించాలి. ప్రతి ఫిర్యాదుకు ఒక ప్రత్యేక ట్రాకింగ్ నంబర్ ఇచ్చి, దాని పురోగతిని ఫిర్యాదు చేసిన వ్యక్తి యాప్‌లోనే తెలుసుకునే అవకాశం కల్పించాలి. సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ ప్రభుత్వం, అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తే కల్తీ ఉత్పత్తులపై సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుంది. ప్రజల అప్రమత్తతకు సాంకేతికత తోడైతేనే కల్తీ రహిత సమాజ నిర్మాణం వేగవంతమవుతుంది. పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన ఉత్పత్తులను గుర్తించే విద్యను అందించాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు; వ్యాపారులు, తయారీదారులు, వినియోగదారులు అందరి సామాజిక బాధ్యత. నాణ్యతను ఎంచుకోవడం ఖర్చు కాదు అనే విషయాన్ని ప్రతి వినియోగదారుడు గుర్తించాలి, మీ నాణ్యమైనవి వాడడం అనేది మీ ఆరోగ్యంపై పెట్టుబడి అవుతుంది. తక్కువ ధరకు మోసపోవద్దు, నాణ్యమైన వస్తువులను ఎంచుకుని ఆరోగ్యాన్ని, డబ్బును, భవిష్యత్తును కాపాడుకుందాం. కల్తీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తిద్దాం.



**డాక్టర్. వై.సంజీవ కుమార్**
**ఫౌండర్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,**
**9393613555, 9493613555**



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**రూ.35 లక్షలతో వీరన్న పల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం**
**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి జూలై15 (జనంసాక్షి) :** ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి,ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని వీరన్న పల్లి గ్రామంలో బుధవారం రూ,20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి,ఎంజిఎన్ఆర్ఈజి ఎస్ నిధుల నుండి రూ,15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ కడారి రాము యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.గ్రామపంచాయతీలో పరిపాలన సౌలభ్యం కొరకే నూతనంగా పంచాయతీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.సీసీ రోడ్ల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువలు,తాగునీటి వసతుల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి త్వరితగతిన పనులను పూర్తిచేయాలని అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు.గ్రామ అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా ప్రజలంతా కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి రాము యాదవ్,ఉప సర్పంచ్ నూనె రాఘవేందర్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి,మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్,శ్రీశైలం,రాజు,మాజీ ఎంపిటిసి రమేష్,కాంగ్రెస్ నాయకులు యాదిరెడ్డి,అజీజ్,ఆవాంచ నరసింహారెడ్డి,రేణు రెడ్డి,డేవిడ్,తిరుపతయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివకుమార్ గౌడ్,మిన్నాల వెంకటయ్య,కడారి లక్ష్మణ్ యాదవ్,రాజేందర్ నాయక్,వివిధ గ్రామాల కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఐదుగురు అరెస్ట్..**

**రూ.20,300 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం**

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ పరిధిలోని నార్త్ బాలాజీ హిల్స్‌లో పేకాట ఆడుతున్న వారిపై మేడిపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.



వారి వద్ద నుంచి రూ.20,300 నగదు, ఐదు స్మార్ట్‌ఫోన్లు, రెండు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం ఎ. రవికుమార్, కానిస్టేబుల్ రాఘవేంద్రతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నార్త్ బాలాజీ హిల్స్‌లోని ప్లాట్ నంబర్ 54పై దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న భోగంపేట నర్సిరెడ్డి (45), చిత్రి రాంబాబు (48), బద్దం మైపాల్ రెడ్డి (58), అడెల్లా (41), అయ్యప్ప రెడ్డి (76)లను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.20,300 నగదు, ఐదు స్మార్ట్‌ఫోన్లు, రెండు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.